జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి: 8886022523



సంపుటి 4 సంచిక 319 | హైదరాబాద్, సెప్టెంబరు 09 గురువారం 2021 | 8 పేజీలు | వెల: 5.00


## ప్రణాళికలు, ప్రక్రియల కోసం

## వైరస్ వేచిచూడదు: హైకోర్టు



హైదరాబాద్, సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో కరోనా పరిస్థితులపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. మూడో దశను ఎదుర్కొనేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామంటూ రాష్ట్ర ప్రజారోగ్యశాఖ సంచాలకులు (డీహెచ్) శ్రీనివాస్ ఉన్నత న్యాయస్థానానికి నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా తాత్కాలిక సీజే జస్టిస్ ఎం.ఎస్.రామచంద్రరావు, జస్టిస్ టి.వినోద్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రణాళికలు, ప్రక్రియల కోసం వైరస్ వేచి చూడదని వ్యాఖ్యానించింది. ప్రభుత్వాలు కొన్ని చర్యలు చేపడుతున్నప్పటికీ.. మరింత చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది.

'ఇప్పటికే కరోనా బారిన పడి అనేక మంది చనిపోయారు. గత అనుభవాల దృష్ట్యా నష్టాన్ని నివారించాలి. మూడో దశ ముప్పు ముంచుకొస్తోంది. కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే కేసులు పెరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా చర్యలు చేపట్టాలి. మేం ఆదేశించినా నిపుణుల కమిటీ భేటీ నిర్వహించలేదు. జనగామ, కామారెడ్డి, నల్గొండ, ఖమ్మంలో పాజిటివిటీ ఒక శాతానికి పైగా ఉంది. వారంలో నిపుణుల కమిటీ సమావేశం నిర్వహించి మూడో దశ ఎదుర్కొనే ప్రణాళికలను రూపొందించాలి. పిల్లల చికిత్సకు తీసుకున్న వివరాలు సమర్పించాలి. మా ఆదేశాలు అమలు కాకపోతే డీహెచ్, కేంద్ర నోడల్ అధికారి కోర్టుకు రావాలి" అని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఈనెల 22కి వాయిదా వేసింది.

## అసోంలో ఘోరం

### బ్రహ్మపుత్రలో విషాదం.. 100 మందితో వెళ్తున్న రెండు పడవలు ఢీ!



గువాహటి, సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి: అసోంలోని బ్రహ్మపుత్ర నదిలో విషాద ఘటన చోటుచేసుకుంది. జోర్హాత్‌లో నిమతి ఘాట్ వద్ద రెండు ప్రయాణికుల పడవలు పరస్పరం ఢీకొన్నాయి. ప్రమాద సమయంలో ఈ రెండు పడవల్లో 100 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. అసోం రాజధాని గువాహటికి 350 కి.మీల దూరంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ప్రమాదానికి గురైన పడవల్లో ఒకటి మజులి నుంచి నిమతి ఘాట్‌కు వస్తుండగా.. ఇంకో పడవ ఎదురుగా వెళ్తోంది. ఈ ప్రమాదంలో అనేకమంది గల్లంతైనట్టు సమాచారం. ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంలో చిక్కుకున్న కొందరు ప్రయాణికులు నీళ్లలోకి దూకి తమను తాము రక్షించుకొనేందుకు ప్రయత్నిస్తున్నట్టు వీడియోల్లో రికార్డయింది. మరోవైపు, ఈ ప్రమాదంలో ప్రయాణికుల లగేజీతో ఉన్న మోటార్ బైకులు, కార్లు సైతం కొట్టుకుపోయాయి. ఘటనా స్థలానికి ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు చేరుకొని సహాయక చర్యలను ప్రారంభించాయి. ఈ ప్రమాదంలో కొందరిని కాపాడి వారిని ఆస్పత్రులకు తరలించారు.

**సహాయక చర్యలకు సీఎం ఆదేశం..**

ఈ ఘటనపై అసోం సీఎం హిమంతబిశ్వశర్మ స్పందించారు. ఈ విషాదం తననెంతగానో బాధించిందని ట్వీట్ చేశారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాల సహకారంతో సహాయక చర్యలు చేపట్టాలని మజులి, జోర్హాత్ జిల్లాల అధికారులకు ఆదేశాలు జారీచేశారు. మంత్రి బిమల్ బోరాను తక్షణమే ఘటనా స్థలానికి వెళ్లాలని ఆదేశించారు. ఘటనా స్థలాన్ని గురువారం తాను సందర్శిస్తానని వెల్లడించారు. అక్కడి పరిణామాలను సీఎం ముఖ్యకార్యదర్శి సమీర్ కుమార్ సిన్హా సమీక్షిస్తున్నారు.

## రాష్ట్ర ప్రజలకు తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్



హైదరాబాద్, సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా కవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 'ఎవని భాషను వాడు రాయాలె, మాట్లాడాలె' అనే కాళోజీ మాతృభాష స్ఫూర్తి తెలంగాణ సాంస్కృతిక ఉద్యమానికి దిక్సూచిగా నిలిచిందని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ భాషా సాహిత్యానికి కాళోజీ అస్తిత్వ స్పృహను అందించారని, వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ అమ్మ భాషకు సాహితీ గౌరవాన్ని మరింతగా పెంచేందుకు తెలంగాణ సాహితీ వేత్తలు కృషిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భాషా సాహిత్య రంగాల్లో కృషి చేస్తున్న కవులు రచయితలను గుర్తించి వారికి కాళోజీ పేరున పురస్కారాలను అందిస్తూ ప్రభుత్వం గౌరవించుకుంటున్నది గుర్తు చేశారు. 'పుట్టుక నీది.. చావు నీది.. బతుకంతా దేశానిది' అని నినదించిన కాళోజీ జీవితం అంతా తెలంగాణ భాషా సాహితీ సేవ దిశగా సాగిందన్నారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న కాళోజీ పురస్కారాన్ని.. ఈ ఏడాది ప్రముఖ కవి రచయిత పెన్నా శివరామకృష్ణ అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఆయనకు సీఎం కేసీఆర్ అభినందనలు తెలిపారు.



## సిరిసిల్ల వరదలపై..

## మంత్రి కేటీఆర్ సమీక్ష

రాజన్న సిరిసిల్ల,సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారీ వర్షాల వలన కలిగిన నష్టాలపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్.. జిల్లా అధికారులతో కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. వరదల వలన ముంపుకు గురైన ప్రాంతాల పరిస్థితిని, పునరావాస ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో వరదలు వచ్చిన ఎలాంటి నష్టం కలగాకుండా చేపట్టాల్సిన అంశాలపై కేటీఆర్ అధికారులతో చర్చించారు.సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో వర్షం నీరు ఎక్కడా నిలవకుండా ఉండేలా నిర్దిష్టమైన ప్రణాళిక రూపొందించాలని కేటీఆర్ అధికారులను ఆదేశించారు. రాబోయే వారం రోజుల్లోగా జిల్లాలో పంట నష్టానికి సంబంధించిన నివేదిక సమర్పించాలన్నారు. పట్టణంలో వరదల సమస్య మరోసారి పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ రాహుల్ హెగ్డే, నీటిపారుదల, మున్సిపల్, పంచాయతీ, వ్యవసాయ, ఇతర సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు.

## అన్నదాతలకు కేంద్రం శుభవార్త



న్యూఢిల్లీ, సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి: రైతుల నుంచి సేకరించే రబీ పంటల ఉత్పత్తుల కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)లను కేంద్ర ప్రభుత్వం పెంచింది. గోధుమల ఎంఎస్‌పీని 100 కేజీలకు రూ.40 పెంచి, రూ.2,015గా నిర్ణయించింది. గోధుమల ఉత్పాదక వ్యయం క్వింటాలుకు రూ.1,008గా అంచనా వేసింది. అదే విధంగా ఆవాలు క్వింటాలుకు రూ.400 చొప్పున పెంచి, రూ.5,050గా నిర్ణయించింది. బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన ఆర్థిక వ్యవహారాలపై కేబినెట్ కమిటీ (సీసీఈఏ) సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఖరీఫ్, రబీ సీజన్లలో పండే 23 పంటలకు ప్రభుత్వం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)ని ప్రకటిస్తుందన్నసంగతి తెలిసిందే. గోధుమలు, ఆవాలు ముఖ్యమైన రబీ పంటలు. సీసీఈఏ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆరు రబీ పంటలకు ఎంఎస్‌పీని పెంచినట్లు తెలిపింది. 2021-22 సాగు సంవత్సరం (జూలై-జూన్), 2022-23 మార్కెటింగ్ సంవత్సరం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. 2020-21 క్రాప్ ఇయర్‌లో క్వింటాలు గోధుమలకు ఎంఎస్‌పీ రూ.1,975 అని, దీనిని రూ.40 పెంచి, రూ.2,015గా నిర్ణయించినట్లు సీసీఈఏ తెలిపింది. బార్లీ ఎంఎస్‌పీని క్వింటాలుకు గత ఏడాది కన్నా రూ.35 పెంచుతూ, రూ.1,635గా నిర్ణయించినట్లు తెలిపింది. (మిగతా 2లో..)

# 120 ఏళ్ల రికార్డు గల్లంతు

### తెలంగాణలో కుండపోత వర్షాలు
### నీటమునిగిన వరంగల్, సిరిసిల్ల
### ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి
### ఆరుగురి మృతి.. ఇద్దరి గల్లంతు
### నడికూడలో 38.8 సెం.మీ. వర్షపాతం



హైదరాబాద్, సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణలో వర్ష బీభత్సానికి ప్రత్యక్ష సాక్ష్యాలసాక్ష్యాలఆకాశానికి చిల్లు పడిందా అన్న రీతిలో కురుస్తున్న కుండపోత వర్షాలతో తెలంగాణలోని పలు జిల్లాలు అతలాకుతలం అవుతున్నాయి. రెండు, మూడు రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో కాలనీలను వరద ముంచెత్తింది. నగరాలు, పట్టణాలు చెరువులుగా మారాయి. రహదారులు కొట్టుకు పోయాయి. చెరువుల కట్టలు తెగి పోయాయి. వాగులు ఉప్పొంగడంతో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వేల ఎకరాల్లో పంటలు మునిగాయి. ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో జనజీవనం అతలాకుతలమైంది. వర్షాలు, వరదలకు ఆరుగురు మృతి చెందగా.. ఇద్దరు గల్లంతయ్యారు.తెలంగాణలో కుండపోతగా కురుస్తున్న వర్షాలకు పాత రికార్డులన్నీ గల్లంతయ్యాయి. గత 120 ఏళ్లలో ఎన్నడూ లేనంత వర్షపాతం తాజాగా నమోదైంది. హన్మకొండ జిల్లా నడికూడలో సోమవారం అర్ధరాత్రి ఒంటిగంట నుంచి మంగళవారం తెల్లవారుజామున 5 గంటల వరకూ (4 గంటల వ్యవధిలో) అత్యధికంగా 38.8 సెంటీమీటర్ల వర్షం కురిసింది. గత 120 ఏళ్ల వర్షపాత రికార్డులను పరిశీలిస్తే.. 1983 అక్టోబరు 6న నిజామామాద్‌లో 24 గంటల వ్యవధిలో నమోదైన 35.5 సెం.మీ. వర్షపాతమే అత్యధికం. తాగాజా ఆ రికార్డు చెరిగిపోయి నడికూడలో సరికొత్త రికార్డు నమోదైంది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 21 ప్రాంతాల్లో 20 నుంచి 38.8 సెం.మీ.ల దాకా వర్షం కురవడంతో ఆయా ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి.

వరంగల్- కరీంనగర్ జాతీయ రహదారిపై, వరంగల్-ములుగు జాతీయ రహదారిపై కటాక్షపూర్ చెరువు వద్ద వరద పోటెత్తడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాకాల వాగు, మున్నేరు, ఆకేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో అనేక చోట్ల రాకపోకలు నిలిచిపోయాయి. కామారెడ్డి-కరీంనగర్ మార్గంలో కమాన్‌పూర్ వద్ద నిర్మాణంలో ఉన్న ప్రధాన రహదారి కొట్టుకుపోయింది. (మిగతా 2లో..)




## పాలక పదవులలో మాదిగలు పనికిరారా..?

### ఎంఎస్పి జిల్లా కోఆర్డినేటర్ రేగుంట మహేష్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08(ప్రజాపాలన) : సమతా దృక్పథం, సమాధా రణ, ప్రజాస్వామిక ప్రభుత్వ ముఖాలు, వీటికి భిన్నంగా ప్రవర్తించే పాలకులు అర్హత ఉండి అవకాశాలు పొందలేని జాతులకు అన్యాయం చేస్తున్నారని ఎం ఎస్ పి జిల్లా కోఆర్డినేటర్ రేగుంట మహేష్ మాదిగ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం మాదిగలపై కక్షగట్టి పాలన రంగంలోకి వారిని రానివ్వకుండా అణచి వేస్తున్నారన్నారు. విద్య, ఉద్యోగం, రాజకీయ, పాలక పదవులలో మాదిగల స్థానాన్ని జీరో స్థాయికి చేర్చిందన్నారు. వీటిని పరిశీలిస్తే మాదిగలకు ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఎంత అన్యాయం చేసిందో అర్థమవుతుందని అన్నారు. యూనివర్సిటీలకు నియమించిన 10 మంది వైస్ ఛాన్స్ లర్ లో గాని, ఈ ఎస్ పి ఎస్ సి కి నియమించిన చైర్మన్, 7 సభ్యులు లో గాని, ప్రవేశ పరీక్షలకు సంబంధించిన 7 సెట్స్ కన్వీనర్ లలో గాని, ఉన్నత విద్యా మండలి నియామకాలలో గాని, ఎక్కడ ఒక్క మాదిగ ను కూడా నియమించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 30కిపైగా జరిగిన నియామకాలలో ఒక్క మాదిగ కూడా లేరన్నారు. ఇప్పటికే మంత్రి వర్గంలో స్థానం లేదన్నా మాదిగ సామాజిక వర్గం వారి హృదయాలలో బలంగా నాటుకుందన్నారు. ప్రభుత్వమే పదవుల విషయంలో వివక్ష చూపినప్పుడు సమాజంలో వివక్ష ఎలా తొలగుతుంది అన్నారు. మాదిగల పాత్ర, మాదిగల త్యాగాలు, లేకుండా తెలంగాణ రాష్ట్రం లేదన్నారు. మంత్రివర్గంలో, పాలక పదవులలో, మాదిగలు నియమించి ప్రభుత్వంలో తగిన భాగస్వామ్యం ఇవ్వాలని పోయారు.

## పోటీ పరీక్షల కోసం మైనార్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

### జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి

మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్08, ప్రజాపాలన : యు.పి.ఎస్.సి.-సి.ఎస్.ఎ.టి. 2022 పరీక్ష కోసం తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ స్టడీ సర్కిల్-మైనార్టీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2021-22 విద్యా సంవత్సరంలో 100 మంది మైనార్టీస్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ప్రవేశ పరీక్ష కోసం అర్హత, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం 33.33 శాతం సీట్లు మహిళా అభ్యర్థులకు అన్ని రిజర్వ్ క్యాటగిరీలలో 3 శాతం సీట్లు దివ్యాంగులకు కేటాయించడం జరుగుతుందని, ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుందని, సాధారణ / ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనార్టీస్ అభ్యర్థులు ఈ నెల 9వ తేదీ నుండి 18వ తేదీ లోగా ఆన్లైన్లో %ష్ట్రజు:// ఎతీవఱర్.వశ్రీఖఅస్త్రుఖ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గం?ల నుండి మధ్యాహ్నం 12 గం?ల వరకు జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హత, ఆసక్తి గల మైనార్టీస్ అభ్యర్థులు (ముస్లిం, క్రైస్తవ, సిఖ్, జైన్, బుద్దిన్, పార్శి) ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మూడు వందల పోలీసు సిబ్బందితో కార్డెన్ సర్చ్



బాలాపూర్: సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి: గణేష్ ఉత్సవాల పండుగ సమయంలో ప్రజలందరూ ఆనందంగా జరుపుకొనేటట్లు ప్రతి ఒక్కరూ అలర్ట్ గా ఉండాలని కార్డాన్ సెర్చ్ మొదలుపెట్టామని రాచకొండ డిసిపి సన్ ప్రీత్ సింగ్ అన్నారు. రాచకొండ పరిధిలో ఉన్న పి ఎస్ సిబ్బంది తో పా టు వనస్థలిపురం ఏసిపి ఆదేశానుసారం గా మీర్ పేట్ పోలీస్ స్టేషన్ సీ.ఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాబోయే గణేష్ ఉత్సవాలు సందర్భంగా బుధవారం మీర్ పేట్ పోలీస్ స్టేషన్ లోని లెనిన్ నగర్ లో కార్డాన్ సర్చ్ ఆపరేషన్ ను ఎల్బీనగర్ జోన్స్ సుమారు 300 పోలీసు సిబ్బందితో సెర్చ్ నిర్వహించారు. రాచకొండ డి సి పి సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ... 78 మోటార్ సైకిల్, 6 ఆటోలు, 58 లిక్కర్ బాటిల్, బీర్ బాటిల్స్ సుమారు 20 వరకు, అదేవిధంగా మొబైల్ సెల్ ఫోన్స్ దొంగలు, ఆటోమొబైల్ దొంగలు, ఆర్డినరీ దొంగలు సుమారు తొమ్మిది మంది ఉన్నారని వెల్లడించారు. లెనిన్ నగర్ ప్రజలందరూ కార్డెన్ సర్చ్ కు ప్రతి ఒక్కరు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. గణేష్ ఉత్సవాల్లో ప్రతి మండపాల దగ్గర ఆర్గనైజేషన్ చేస్తున్న ప్రతి ఒక్కరు జాగ్రత్తలతో పాటు కోవిడ్ నిబంధనలు పాటించాలని అన్నారు. చట్టాన్ని ధిక్కరించిన వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్, నీల రవి నాయక్, బాలాపూర్ సి ఐ భాస్కర్, మీర్ పేట్ పోలీస్ సిబ్బంది, బాలాపూర్ పోలీస్ సిబ్బంది, కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ సహా పలు స్వచ్చంద సంస్థలు ఉచిత వినాయక మట్టి విగ్రహాల పంపిణి

మందమర్రి సెప్టెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిది: మందమర్రి పట్టణంలో వినాయక చవితి పండుగ ను మట్టి విగ్రహాల తో అందరూ జరుపుకోవాలని పలువురు పిలుపు నిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని, రసాయినాలు వాడి తయారు చేసిన విగ్రహాలు నిమజ్జనం చేయడం వలన వాతావరణ కాలుష్యంతో పాటు నీటి కాలుష్యం కూడా పెరుగుతుందని తెలిపారు. పలు స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ పరిరక్షకులు , సింగరేణి వంటి సంస్థలు పర్యావరణాన్ని కాపాడాలన్న ఉద్దేశ్యంతో ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టారని దీనిని భక్తులందరూ వినియోగించుకొని మట్టి గణపతులకు పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని కోరారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించేది: టీబీజీకేఎస్ నాయకులే



బెల్లంపల్లి సెప్టెంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి: సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించేది తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం( టీబీజీకేఎస్) నాయకులు మాత్రమే నని బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీనివాస రావు అన్నారు. బుధవారం నాడు స్థానిక ఖరిగూడ ఉపరితల గనిలో పనిచేసే కార్మికులతో ప్రత్యేకంగా కలుసుకొని సమస్యల పరిష్కారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులతో సమస్యలను తెలుసుకోవడానికి సంస్థ ఏర్పాటు చేసిన బస్సులో నే ప్రయాణం చేసి వారి సమస్యలు తెలుసుకున్నానని తన దృష్టికి తెచ్చిన సమస్యల్ని వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం కూడా జరిగిందని ఆయన అన్నారు. గతంలో కార్మికుల కోసం ఏర్పాటుచేసిన ప్రైవేటు వారి ఆధ్వర్యంలో నడిచే క్యాంటీన్ వారు వెళ్లిపోవడంతో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలోనే క్యాంటీన్ నడుపుతున్నారని అందులో తినుబండారాలు కూడ స్వయంగా కార్మికుల తో పాటు తిని పరీక్షించడం జరిగిందని అన్నారు. కార్మికులకు ఎలాంటి సమస్య ఎదురైనా తనను సంప్రదించి పని చేయించుకోవాలని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నామని అన్నారు. ఇదే పద్ధతిలో కార్మికులకు అనుక్షణం ఎలాంటి కష్టం రాకుండా చూసుకునే బాధ్యత మాదే అని అన్నారు . ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ జీఎం కమిటీ సభ్యులు మారిన వెంకటేశ్వర్లు, గజెల్లీ చంద్రశేఖర్, పిట్ కార్యదర్శి కారనాథంవెంకటేశ్వర్లు ,నాయకులు నర్సింగరావు, భాస్కరాచారి, ఓరం కిరణ్, తిరుపతి, రామ్మోహన్, కాయిత స్వామి, చక్రపాణి, కుదిరే వెంగిలయ్య, టి, వెంకటేశ్వర్లు, కృష్ణంరాజు, దుస్స శ్రీనివాస్, రాజు, కంది శ్రీనివాస్, వామన్, కొండు శంకర్, రమేష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ స్కూల్ నాగులగాని శ్రీనివాస్ కు బెస్ట్ టీచర్ అవార్డ్



మేడిపల్లి, సెప్టెంబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ సాయి మారుతి నగర్ నివాసులు, చిలకనగర్ ఎస్వి మోడల్ హై స్కూల్ సీనియర్ ప్రిన్సిపాల్ కం కరస్పాండెంట్ నాగులగాని శ్రీనివాస్ కు ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బెస్ట్ టీచర్స్ ఆవార్డ్స్ లో భాగంగా మేడ్చల్ జిల్లా నుండి డీఈవో ప్రసాద్, డిప్యూటీ కలెక్టర్ షామ్సన్ ఆధ్వర్యంలో ఇచ్చిన బెస్ట్ టీచర్ అవార్డ్ శ్రీనివాస్ కు వరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి టీచర్స్ ఎమ్మెల్సీ తదితరుల చేతుల మీదుగా సన్మానింపబడి బెస్ట్ టీచర్ అవార్డ్ మెమొంటో అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డిలు మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారని, అదేవిధంగా జిల్లా నుండి నలుగురు ప్రైవేట్ స్కూల్స్ కు చెందిన ఉపాధ్యాయులు బెస్ట్ టీచర్ అవార్డ్ అందుకున్నప్పటికీ మేడ్చల్ నియోజకవర్గం నుండి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ నివాసులు శ్రీనివాస్ అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా 23 సంవత్సరాల స్కూల్ కరస్పాండెంట్ కం సీనియర్ ప్రిన్సిపాల్ ఒక కంప్లైంట్ కూడా లేనటువంటి స్కూల్ యాజమాన్యం శ్రీనివాస్, నా నియోజకవర్గ పరిధిలో ఈ అవార్డు రావడం నాకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా శ్రీనివాస్ లాంటి ప్రిన్సిపాల్స్ వేలాది మందిగా తయారు కావాలని, నిరు పేద విద్యార్థిని విద్యార్థులకు మంచి క్రమశిక్షణ కలిగిన బోధన అందించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్ఈఓ శశిధర్, ట్రాస్మా జిల్లా అధ్యక్షులు శివరాత్రి యాదగిరి ప్రధాన కార్యదర్శి జె నాగరాజు ట్రెజరర్ కరెస్పాండెన్స్ ప్రిన్సిపాల్స్ టీచర్స్ తదితరులు హాజరై శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వినాయక మండపాలలో విద్యుత్ శాఖ అనుమతులు తప్పనిసరి: విద్యుత్ శాఖ అధికారి రఘురామయ్య



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు, సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి: వినాయకచవితి పండుగ సందర్భంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు జూలూరుపాడు మండలంలో ఏర్పాటు చేసే మండపాలకు విద్యుత్ సరఫరా అవసరం కోసం ఆయా మండపాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యుత్ శాఖ ద్వారా తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సి ఉంది. ఒక కిలో వాట్ నుండి 1.5 కిలో వాట్ వరకు 2100 రూపాయలు, 1.5 కిలో వాట్ నుండి 2 కిలో వాట్ వరకు 2800 రూపాయలు, ఇందుకు అదనంగా విద్యుత్ సరఫరా అవసరం కోసం ప్రతి కిలో వాట్ కు 1500 చెల్లించాల్సి ఉంది. మండపాల నిర్వాహకులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ ద్వారా పొందిన రశీదును పోలీస్ శాఖ వారికి సమర్పించాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వినాయక మండపాలకు విద్యుత్ సరఫరా కోసం అనుమతి చేసుకోవాలని వినాయక మండపాలు ఏర్పాటు చేస్తున్న భక్తులకు విద్యుత్ శాఖ అధికారి రఘురామయ్య తెలిపారు

## వైన్స్ ముందు నిరసనకు దిగిన మద్యం ప్రియులు



దంతాలపల్లి సెప్టెంబర్08 (ప్రజాపాలన న్యూస్) మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర వైన్స్ లోని మందు ను బెల్టు షాపులకు తరలిస్తూ అక్రమార్జన ధ్యేయంగా పని చేస్తున్నదని, మద్యం ప్రియులు వైన్స్ ముందు బుధవారం నిరసనకు దిగారు, కల్తీ మద్యం అమ్ముతూ ఎమ్ఆర్పి రేటు కన్నా ఎక్కువ తీసుకుంటూ మద్యం ప్రియులకు కావాల్సిన ఐబి. ఎంసీ. కింగ్ ఫిషర్ బీర్ బెల్ట్ షాపులు తరలిస్తూలు కూలీనాలీచేసి అలసట తీర్చుకోవడానికి వైన్స్ కు వచ్చి పేద ప్రజలు అడిగిన మందును ఇవ్వకుండా లేదంటూ దాటి వేస్తూ ఎక్కువ ధరలకు బెల్ట్ షాప్ లో కొనుగోలు చేసుకోమని రీతిలో మాట్లాడుతున్న వైన్స్ యజమాన్యం పై విచారణ జరిపి స్టాక్ ను పరిశీలించి కల్తీ మద్యాన్ని హరి కట్టవలసిన ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే వైన్స్ లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోయారు . ఇకనైనా ఎక్సైజ్ సూపర్డెంట్ కమిషనర్లు స్పందించి దంతాలపల్లి వైన్లపై తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి

### వినాయక మండపాల వద్ద ్ర కోవిడ్ నిబంధనలు పాటించాలి
### చేవెళ్ల సీఐ జి.విజయ భాస్కర్ రెడ్డి వెల్లడి



రంగారెడ్డి సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి:చేవెళ్ల మండల పరిధిలో గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని చేవెళ్ల సీఐ జి.విజయ భాస్కర్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో వినాయకుల మండపాల అనుమతుల కోసం %ంజూశీశ్రీఱఎవ.స్త్రశీజ.ఱఅ% లో తప్పనిసరి గా తీసుకోవాలని అన్నారు. అనుమతులతో పాటు గణేష్ మండపాల వద్ద కోవిడ్ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. గణేష్ అనుమతి కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అనంతరం వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి అన్నీ సక్రమంగా ఉంటే అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కరోనా వ్యాధి ప్రజలకుండా ఉండేందుకు గ్రామానికి ఒకటి చొప్పున వినాయక చవితి మండపం ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాలను రోడ్లపై రాకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద ఒక వ్యక్తి ఉండేలా చూసుకోవాలన్నారు. అనుమతి పొందిన తర్వాత మండపాల్లో వినాయక విగ్రహం వద్ద నిమజ్జనం అయ్యేంత వరకు అనుమతి పత్రాన్ని అతికించాలని అన్నారు. అనుమతి కోసం దరఖాస్తు చేసుకొనే ఉత్సవ కమిటీ సభ్యులు ఆన్లైన్ దరఖాస్తు ఫారం తో పాటు విద్యుత్ శాఖ అనుమతి, గ్రామపంచాయతీ పర్మిషన్ సౌండ్ భక్తుల కోసం అనుమతి పత్రాన్ని పోలీస్ స్టేషన్ లో అప్పచెప్పి పర్మిషన్ చేసుకోవాలని, డీజేలకు పర్మిషన్ లేదని ఆయన సూచించారు.

## గణపతి విగ్రహాలు ఏర్పాటు కు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి: ఏసిపి రహెమాన్



మందమర్రి సెప్టెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిది: మందమర్రి లో వినాయక చవితి ఉత్సవాన్ని పురస్కరించుకొని విగ్రహాలు ఏర్పాటు చేసుకొనే భక్తులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని బెల్లంపల్లి ఏసిపి రహెమాన్ తెలిపారు. ఈ సందర్భంగా బుదవారం సింగరేణి కమ్యూనిటి హాల్ నందు మందమర్రి పట్టణంలోని గణపతి మండపాల నిర్వాహకులతో పోలీసులుప్రత్యేక సమావేశం ఏర్పాటు చసారు. ఈ సందర్భంగా ఏసిపి రహెమాన్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ కోవిడ్ నిభందనలు పాటించాలన్నారు. ఉత్సవాల నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్లైన్ లో దరఖాస్తుచేసుకొని అనుమతి పొందాలని తెలిపారు. ప్రతీ మండపానికి ఒక ఇన్చార్జిని నియమించాలని అన్నారు. విద్యుత్ శాఖ అనుమతి, అగ్నిమాపక శాఖ అనుమతి, మున్సిపల్ అదికారుల అనుమతి తీసుకొవాలని స్పష్టం చేసారు. డిజెలకు అనుమతి లేదని ఆయన తెలిపారు. నిభందనలు ఉల్లంగించే వారిపై చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ ప్రమోద్ రావు, ఎస్ ఐ భూమేష్, పోలీస్ సిబ్బంది, మండప నిర్వాహకులు పాల్గోన్నారు.

## కర్త దానం పై అవగాహనా సదస్సు ను నిర్వహించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ




మందమర్రి సెప్టెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిది: మందమర్రి ఏరియాలోని గనుల వృత్తి శిక్షణా కేంద్రంలో , సి ఇ ఆర్ క్లబ్‌లో శిక్షణ పొందుతున్న నూతన కార్మికుల కు తలసేమియా సికిల్ సెల్ మరియు రక్తదానం పై మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ తరుపున అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మందమర్రి వృత్తి శిక్షణా కేంద్రం మేనేజర్ జి శంకర్ మాట్లాడుతూ కర్తదానం ప్రణాదానం అని మనం ఇచ్చే రక్తం ద్వారా ఎంతో మంది ప్రాణాలు కాపాడ వచ్చని ఆయన అన్నారు.

## అన్నదాతలకు కేంద్రం శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

శనగపప్పు ఎంఎస్పీని క్వింటాలుకు రూ.5,230గా నిర్ణయించింది. ఇది అంతకు ముందు కన్నా రూ.130 ఎక్కువ. పెసలు, ఉలవలు వంటి పప్పుల ఎంఎస్పీని క్వింటాలుకు రూ.400 పెంచి, రూ.5,500గా నిర్ణయించింది. క్వింటాలు కుసుమలకు ఎంఎస్పీని రూ.114 పెంచి, రూ.5,327గా నిర్ణయించింది. రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర పొందాలనే లక్ష్యంతో 2022-23 రబీ మార్కెటింగ్ సీజన్‌లో రబీ పంటల ఎంఎస్పీని పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. సగటు ఉత్పాదక వ్యయం కన్నా కనీసం 1.5 రెట్లు ఎక్కువ ఉండేవిధంగా ఎంఎస్పీని నిర్ణయిస్తామని 2018-19 కేంద్ర బడ్జెట్‌లో చేసిన ప్రకటనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. అధికారిక లెక్కల ప్రకారం 2021-22 రబీ మార్కెటింగ్ సీజన్‌లో ప్రభుత్వం రికార్డు స్థాయిలో 43 మిలియన్ టన్నుల గోధుమలను సేకరించింది.

## తెలంగాణలో కుండపోత వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేటలోని రామప్ప తూర్పు రోడ్డుకు గండి పడింది. రామప్ప సరస్సు మత్తడి ఉప్పొంగి నీరు ఉధృతంగా రావడంతో ఈ రహదారి తెగిపోయింది. తాడ్వాయి మండలం జంపన్న వాగు ప్రమాదకరస్థాయిలో ప్రవహించడంతో మేడారంతో పాటు పరిసర గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. భద్రాద్రి జిల్లాలో కిన్నెరసాని వాగు ఉప్పొంగడంతో ఆవలి ఒడ్డున ఉన్న గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలం వద్ద మంగళవారం సాయంత్రం 6 గంటలకు గోదావరి వరద 34.5 అడుగులకు చేరింది.

భారీ వర్షాలకు రాజన్నహొసిరిసిల్లహొజిల్లా కేంద్రం నీట మునిగింది. దీంతో ఇతర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి రాకపోకలు స్తంభించిపోయాయి. పట్టణానికి ఎగువన పెద్దచెరువు, జంగమయ్యకుంట, శుద్ధికుంట, కొత్త చెరువులు అలుగు పారడంతో 25 కాలనీలు నీటమునిగాయి. 146 కుటుంబాలకు అధికారులు పట్టణంలోని సినారె కళామందిరం, నర్సింగ్ కళాశాలలో పునరావాసం కల్పించారు. డీఆర్ఎఫ్ బృందం రెండు పడవలతో వచ్చి సహాయ చర్యలు చేపట్టింది. సిరిసిల్లలో యుద్ధ ప్రాతిపదికన సహాయచర్యలు చేపట్టాలని మంత్రి కేటీఆర్ అధికారులను ఆదేశించారు.

## బృహత్ పల్లెప్రకృతి వనం నిర్వహణ పనులు

## పకడ్బందీగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి

మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 8, ప్రజాపాలన :తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలు, గ్రామాల పరిధిలో చేపడుతున్న బృహత్ పల్లెప్రకృతి వనం పనుల నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల మున్సిపల్ పరిధిలో గల 9వ వార్డు పాత మంచిర్యాలలో గల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ రివర్ కన్సర్వేటివ్ ప్లాన్ (ఎన్.ఆర్.సి.పి.) సంబంధిత 22 ఎకరాల ప్రభుత్వ భూమిలో 5 ఎకరాలలో బృహత్ పల్లెప్రకృతి వనం పనులు చేపట్టడం జరిగిందని, 5 ఎకరాలలో సెంట్రల్ నర్సరీ, 5 ఎకరాలలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు తెలిసే విధంగా థీమ్ పార్క్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల తహశిల్దార్ రాజేశ్వర్, మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వరద పరిస్థితులపై అధికారులు అప్రమత్తంగా

## వ్యవహరించాలి: జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి

మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 8, ప్రజాపాలన : వరద పరిస్థితుల్లో అధికార యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గోదావరి నది, ఎన్.టి.ఆర్. నగర్, రాళ్ళవాగు వద్ద వరద నీటి ఉధృతి, పరిస్థితిని సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు వరద పరిస్థితులపై వారిని అప్రమత్తం చేయాలని, ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా చర్యలు చేపట్టడంతో పాటు పునరావాస కేంద్రాలను గుర్తించి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, ఎవరు కూడా చేపలు పట్టేందుకు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ఆయా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల తహశిల్దార్ రాజేశ్వర్, మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పన్పల్లి గ్రామంలో ఆకస్మికంగా తనిఖీ

### జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య



వికారాబాద్ బ్యూరో 8 సెప్టెంబర్ ప్రజాపాలన : పాఠశాలలు పునః ప్రారంభమైన దృష్ట్యా విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించుటకు సర్పన్ పల్లి గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశామని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా విస్తరిస్తున్న సమయంలో పిల్లలు తగిన జాగ్రత్తలు పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని తెలుసుకొనుటకు వచ్చామని పేర్కొన్నారు. విద్యార్థులు మాస్కులు ధరించి శానిటైజర్ చేసుకోవాలని సూచించారు. తరగతి గదుల్లో విద్యార్థులు భౌతిక దూరాన్ని పాటించాలని హితవు పలికారు. ఉపాధ్యాయులు అన్ని జాగ్రత్తలు పాటించి విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో నాగరాజు, సర్పన్ పల్లి గ్రామ సర్పంచ్ షాకేరా బేగం, వికారాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఫకీరా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## జై బోలో గణేష్ మహారాజ్ కి జై



మధిర సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి: ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య సంక్షేమం సంఘం సహకారంతో శ్రీ వినాయక వ్రత కల్పం ప్రతులు పంపిణీఈ రోజు మధిర పట్టణం లో రాజాజి రోడ్డు నందు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంక్షేమం సంఘం అధ్యక్షులు శ్రీ సిద్ధం శెట్టి శ్రీకాంత్ గారి ఆర్థిక సహకారంతో శ్రీ సిద్ధి వినాయక వ్రత కల్పముపుస్తకాలు పంపిణీ చేసినారుఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథి జిల్లా మాజీ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు శ్రీ ఇరుకుళ్ల లక్ష్మీ నరసింహారావు , మరియు పెద్దలు జంగా వెంకట్రావమ్మ యర్రా సుబ్బమ్మ చేతమహంకాళివిఘ్నేశ్వర వ్రతకల్పం పూజా విధానం ప్రతులు పంపిణీ చేసినారుఈ కార్యక్రమం ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య సంక్షేమ సంఘం చైర్మన్ పల్లపోతు ప్రసాదరావు గారి ఆధ్వర్యంలో కోమటిడి శ్రీనివాసరావు, యర్రా లక్ష్మణ్, చారుగుండ్ల లక్ష్మీ నరసింహ మూర్తి కోమటి సుధాకర్ కొల్ల శ్రీనివాసరావు మహంకాళి వెంకట శ్రీనివాసరావు కిరాణ, ఇరుకుళ్ళ సురేష్, కూరపాటి హరి వట్టికొండ నాగేశ్వరరావు గార్లు పాల్గొన్నారు.

## సీడ్ గణేష్ విగ్రహాలను బ్రాహ్మణులకు అందజేసిన

## టీఆర్ఎస్ నాయకులు నేర్థం భాస్కర్ గౌడ్



మేడిపల్లి, సెప్టెంబర్8 (ప్రజాపాలన ప్రతినిధి) : ఎంపీ సంతోష్ కుమార్ పిలుపు మేరకు ఉప్పల్లోని స్థానిక బ్రాహ్మణులకు సీడ్ గణేష్ విగ్రహాలను టీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి నేర్థం భాస్కర్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ పచ్చదనం పరిరక్షణలో భాగంగా సీడ్ గణేష్ విగ్రహాలను వాడి నవరాత్రుల పూజ అనంతరం నిమజ్జనం చేసినట్లయితే తిరిగి మొక్కలు పెరిగి పర్యావరణానికి హాని కలగకుండా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సీడ్ గణేష్ విగ్రహాలను వాడాలని విజ్ఞప్తి చేశారు.

# అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా గ్రామ కమిటీలు

### వికారాబాద్ మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు కమాల్ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 08 సెప్టెంబర్ ప్రజాపాలన : గ్రామీణ ప్రాంతాలలో అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా గ్రామ కమిటీలను నియమిస్తున్నామని వికారాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కమాల్ రెడ్డి అన్నారు. పురపాలక ఐటి శాఖ మంత్రి పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాల మేరకు వికారాబాద్ ఎమ్మెల్యే డా.మెతుకు అనంద్ సూచనతో గ్రామాలలో తెరాస పార్టీ గ్రామ కమిటీలు, రైతుబంధు కమిటీలు, సోషల్ మీడియా కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గొట్టిముక్కుల గ్రామ కమిటీ అద్యక్షునిగా మోత్కూరి ఆంజనేయులు. ద్యాచారం గ్రామ కమిటి అధ్యక్షునిగా పట్లోళ్ళ మల్లిఖార్జున్ సర్పన్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షునిగా కొత్తకాపు మాణిక్ రెడ్డి. జైదుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షునిగా చిన్న లక్ష్మని వేంకటేష్. గోధుమగూడ గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఏనుగు సుభాన్ రెడ్డి. రాళ్ళ చిటంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షునిగా %దీ%. కిష్టయ్య. పీలారం గ్రామకమిటీ అధ్యక్షునిగా మామిడిపల్లి మల్లారెడ్డి లతో పాటు రైతుబంధు, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సెల్, యువజన విభాగం, మహిళా విభాగం, సోషల్ మీడియా విభాగాల అధ్యక్షుల నియామకం చేశామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాం లోనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం చేయడం కొరకే గ్రామ కమిటీ లు వేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు నర్సిములు, షకీరాఖాన్. జనరల్ సెక్రటరీ సత్యయ్య గౌడ్ రైతు బంధు అధ్యక్షులు వెంకటయ్య, సర్పంచుల సంఘం అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు పట్లే వెంకటేశ్వర్లు, ఎల్లన్నోల్ల అంజయ్య, అనిత సత్యయ్య గౌడ్, ముష్లయాస్మిన్ గౌస్, కొంపల్లి భారతమ్మ నర్సిములు, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, రాంరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పాండు, ఎస్ సి సెల్ అధ్యక్షులు రవి, మైనార్టీ సెల్ అధ్యక్షులు గయాజ్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు అనిల్, నాయకులు సురేష్ కార్యర్తలు పాల్గొన్నారు.

## గురుకుల కెజిబివి, సమగ్ర శిక్ష సిబ్బందికి పిఆర్సీ ఉత్తర్వులు విడుదల చేయాలి

బోనకల్లు, సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి: వివిధ మేనేజ్మెంట్లలోని గురుకుల పాఠశాలల సిబ్బందికి, కెజిబివి సిబ్బందికి, సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు పిఆర్సీ ఉత్తర్వులు వెంటనే విడుదల చేసి ఏప్రిల్ నుండి ఆర్థికలాభం వర్తింప చేయాలని టియస్ యుటియఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతురామకృష్ణ,మండల అధ్యక్షులు కంభం రమేష్, బుధవారం భోజన విరామ సమయంలో కేజీబీవీ, బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ గురుకులాలు, మరియు యం ఆర్ సి ఎదుట జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం గురుకులాలకు , కెజిబివి సిబ్బందికి పిఆర్సీ ఉత్తర్వులు ఇవ్వకుండా తాత్సారం చేయడం పట్ల విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఉద్యోగులు అందరికీ వేతన సవరణ అమలుకు ఉత్తర్వులు ఇచ్చి మూడు నెలలు గడిచాయి.వారు రెండు నెలలుగా నూతనవేతనాలు తీసుకుంటున్నారు. సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల యాజమాన్యాలలో నిర్వహించబడుతున్న విద్యా సంస్థల్లో పనిచేస్తున్న బోధన బోధనేతర ఉద్యోగులకు కెజిబివి తదితర సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు పిఆర్సీ అమలుకు ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చినప్పటికీ ఆయా శాఖలు అనుబంధ ఉత్తర్వులు ఇవ్వటంలో జరుగుతున్న అసాధారణ జాప్యం వలన సంబంధిత ఉద్యోగులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. పిఆర్సీ ఉత్తర్వులు విడుదల కావాలంటే దక్షిణలు సమర్పించుకోవాలంటూ కొందరు ప్రలోభాలకు గురిచేస్తూ వసూళ్ళకు పూనుకుంటున్నట్లు టిఎస్ యుటిఎఫ్ దృష్టికి వచ్చింది. ఉత్తర్వుల విడుదలలో జాప్యమే ఇటువంటి అపసవ్యతకు కారణం కనుక ప్రభుత్వం వెంటనే పిఆర్సీ అమలు ఉత్తర్వులు విడుదల చేసి ఉపాధ్యాయులు ఉద్యోగుల ఆందోళనను నివారించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి కోరారు. సమస్యలు పరిష్కారం కాకుంటే సెప్టెంబర్ 3వ వారంలో రాష్ట్ర స్థాయిలో మహాధర్నా నిర్వహించాలని టిఎస్ యుటిఎఫ్ నిర్ణయించిందని తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టియస్ యుటియఫ్ మండల అధ్యక్షులు కంభం రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఎం సి ఆర్ చంద్ర ప్రసాద్ , బి ప్రీతం, ఉపాధ్యక్షురాలు పి సుశీల, పి గోపాల్ రావు,చిన్న రంగారావు, కేజీబీవీ ఎస్ ఓ కమల వాహిని, కవిత, వసుంధర, రాణి, రత్నమాల, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు పి పుల్లా రాణి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ రాంబాబు, సి ఆర్ పి ల సంఘం నాయకులు ఎస్ కే పాషా, రమేష్, ఎన్ కె నాగులుమీరా, అబ్రహం, సూరయ్య, సోషల్ వెల్ఫేర్ మరియు బిసి వెల్ఫేర్ గురుకుల ఉపాధ్యాయులు, గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతో మెరుగైన ఆరోగ్యం

### మూలమాడ గ్రామ అంగన్వాడీ టీచర్ బి.సుమిత్ర



వికారాబాద్ బ్యూరో 8 సెప్టెంబర్ ప్రజా పాలన: పాలిచ్చే తల్లులు వరి గోధుమ రాగులు జొన్నలు సజ్జలు బంగాళదుంపలు బీట్రూట్ లతో తయారైన ఆహారాన్ని తీసుకోవాలని మూలమాడ గ్రామ అంగన్వాడి టీచర్ అన్నారు. బుధవారం నవాబ్ పేట్ మండల పరిధిలోని మూలమాడ గ్రామంలో పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరుగుదలకు ఉపయోగపడే వేరుశెనగ కందిపప్పు పెసరపప్పు మినపప్పు బాదంపప్పు వంటివి తీసుకోవాలని సూచించారు మాంసకృత్తులను ఇచ్చే చేపలు గుడ్లు మాంసం పాలు మొదలగునవి తీసుకోవాలని పేర్కొన్నారు ఆరోగ్య రక్షణకు విటమిన్లు ఖనిజలవణాలు ఆకుకూరలు మెంతికూర తోటకూర గోంగూర బచ్చలి కూర ఆహారం తీసుకోవాలని వివరించారు వీటితో పాటు ఉ వంకాయ బెండకాయ సొరకాయ బీరకాయ మునక్కాయ టమాటా క్యాబేజి క్యారెట్ బీన్స్ మొదలగునవి తీసుకోవాలని వివరించారు మామిడి పనస నారింజ బొప్పాయి అరటి ఆపిల్ సీతాఫలం జామ నిమ్మ దానిమ్మ పండు కూడా తీసుకుంటే ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని చెప్పారు ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు గర్భిణీలు బాలింతలు పిల్లల బొమ్మలు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్యామల వివో బి స్వప్న పాల్గొన్నారు.

## గుండా మల్లేష్ జీవితాన్ని అందరూ ఆదర్శంగా

## తీసుకోవాలి: మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి



బెల్లంపల్లి సెప్టెంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ జీవితాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకొని అనుసరించాలని మాజీ ఎమ్మెల్యే అమ్రాజుల శ్రీదేవి అన్నారు. బుధవారం నాడు గుండా మల్లేష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక సింగరేణి కళావేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యేగా పదవిలో ఉన్నప్పుడు తాను ఎన్నడూ ఆడంబరాలకు పోలేదని మామూలుగా ప్రజలతో మమేకమై నిత్యం ప్రజల సమస్యల సాధన కోసం ఎంత రాత్రి వరకైన ఉండి సమస్యల సాధన కోసం పోరాడే వాడని, తనకంటూ ఎలాంటి ఆస్తులు సంపాదించుకున్న ప్రజల కోసమే పాడుపడ్డ నిస్వార్థ సేవా భావం గలవాడని, ప్రజాప్రతినిధులందరూ ఆయన అనుసరించిన మార్గాలను అలవాటు చేసుకుని ఆచరించాలని ఆమె అన్నారు.

## టిఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి: వికారాబాద్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు గయాజ్



వికారాబాద్ బ్యూరో 08 సెప్టెంబర్ ప్రజాపాలన : టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సకల జనులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని వికారాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు గయాజ్ అన్నారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాలలో గ్రామ కమిటీలను మండల అధ్యక్షుడు కమాల్ రెడ్డి ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా గయాజ్ మాట్లాడుతూ..వికారాబాద్ మండలంలో టిఆర్ఎస్ పార్టీని బలోపేతం కొరకు అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ పటిష్ఠమవడమే కాకుండా సంక్షేమ పథకాలను అవగాహన పరిచి చైతన్యం చేయాలని కోరారు.



ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 09, సెప్టెంబరు 2021

# మాదిగల్లో ఒక్కళ్లు కూడా పనికిరారా!

సమతా దృక్పథం, సమాదరణ ప్రజాస్వామిక ప్రభుత్వ మూలాలు. వీటికి భిన్నంగా ప్రవర్తించే పాలకులు అర్హత ఉండీ అవకాశాలు పొందలేని జాతులకు అన్యాయం చేస్తారు. ఇప్పుడు తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం ఇదే చేస్తున్నది. మాదిగలపై కక్షగట్టి పాలన రంగం లోకి వారిని రానివ్వకుండా అణచివేస్తున్నది. విద్య, ఉద్యోగ, రాజకీయ పాలక పదవుల్లో మాదిగల స్థానాన్ని జీరో స్థాయికి చేర్చింది. ఇటీవల విద్యా వ్యవస్థలో పదవులకు నియామకాలు జరిగాయి. వీటిని పరిశీలిస్తే మాదిగలకు ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఎంత అన్యాయం చేసిందో అర్థమవుతుంది. యూనివర్సిటీలకు నియమించిన పదిమంది వైస్ చాన్సలర్లలో గానీ, టీఎస్‌పీఎస్‌సీకి నియమించిన చైర్మన్, ఏడుగురు సభ్యులలో గానీ, ప్రవేశ పరీక్షలకు సంబంధించిన ఏడుగురు సెట్స్ కన్వీనర్లలో గానీ, ఉన్నత విద్యామండలి నియమకాల్లో గానీ ఎక్కడా ఒక్క మాదిగను నియమించలేదు. ముప్పైకి పైగా జరిగిన నియామకాల్లో ఒక్క మాదిగ లేదు. అంతేకాదు కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూలో పరిపాలన అనుభవం కలిగిన మాదిగ ప్రొఫెసర్‌ని రిజిస్ట్రారుగా నియమిస్తే ఓర్చుకోలేక ప్రభుత్వం జోక్యం చేసుకొని గంటల వ్యవధిలో ఆ ఉత్తర్వులను రద్దు చేయించింది. అయితే పైన పేర్కొన్న అన్ని విభాగాల్లో మాల సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ పదవి వారికే ఇచ్చారు. అలాగే ప్రతి విభాగంలోను రెడ్డి సామాజిక వర్గానికి పెద్దపీట వేశారు. ఇది మాదిగ జాతిని ఘోరంగా అవమానించే చర్యనే. మాదిగలు పదవుల్లోకి రాకుండా ప్రభుత్వం పకడ్బందీగా కుట్రను అమలు చేస్తున్నది. చదువులు నేర్పించే వ్యవస్థ నుండి మాదిగలను అధికారికంగా 'వెలి' వేసింది. ఇప్పటికే మంత్రి వర్గంలో స్థానం లేదన్న ఆవేదన మాదిగ సామాజిక వర్గం వారి హృదయాల్లో బలంగా నాటుకుంది. ముఖ్యమంత్రి నియమించుకున్న సలహాదారుల్లోనూ, ముఖ్యమంత్రి కార్యాలయం లోనూ మాదిగలకు స్థానం ఇవ్వలేదు. తెలంగాణ ఏర్పడిన తరువాత మొదటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ తరువాత ఆ స్థానంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రదీప్ చంద్ర రావాల్సి ఉండగా రెండుసార్లు రాజీవ్ శర్మ కాలాన్ని పొడిగించి ప్రదీప్ చంద్ర కాలాన్ని హరించి వేశారు. పోలీస్ శాఖలో మొదటి డీజీపీ అనురాగ్‌శర్మ తరువాత అదే స్థాయిలో ఉన్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన కృష్ణప్రసాద్‌కు అవకాశం రావాలి. కానీ అతడినీ దూరం పెట్టారు. చివరికి పదవీ విరమణ అనంతరం ఇద్దరు శర్మలకు ప్రభుత్వ సలహాదారులుగా గౌరవం దక్కితే, ప్రదీప్ చంద్ర, కృష్ణప్రసాద్‌లకు అవమానాలు వీడ్కోలుగా లభించాయి. ఉద్యమ నేతగా కేసీఆర్ ఇచ్చిన దళిత ముఖ్యమంత్రి హామీ ప్రకారం మెజార్టీ జనాభా కలిగిన మాదిగలకు ముఖ్యమంత్రి పదవి రావాలి. కానీ మోసం చేశారు. రెండవ స్థానంలో ఉప ముఖ్యమంత్రిగా డా.రాజయ్య ఐదేళ్ల పాటు కొనసాగాలి. కానీ అకారణంగా బర్తరఫ్ చేశారు. ఇప్పుడు రెండోసారి మంత్రి వర్గంలోనైనా మాదిగలకు స్థానం లభిస్తుందని ఆశిస్తే మళ్ళీ అన్యాయమే జరిగింది. మొదటి ప్రభుత్వంలో ఎమ్మెల్సీ హోదాలో ఉప ముఖ్యమంత్రిగా పదవిలో కొనసాగిన మహమ్మద్ ఆలీ రెండోసారి కూడా ఎమ్మెల్సీ హోదాలో మంత్రిగా కొనసాగుతున్నాడు. కానీ అదే హోదాలో పని చేసిన కడియం శ్రీహరిని మాత్రం రెండవ సారి మంత్రిగా తీసుకోకపోవడం దారుణం. రెండుసార్లు ప్రజాప్రతినిధిగా గెలిచి అత్యధిక ఓట్లతో టీఆర్ఎస్ పార్టీలోనే మొదటి స్థానంలో నిలిచిన చెన్నూరు ఎమ్మెల్యే నల్లాల ఓదేలు స్థానాన్ని బాల్క సుమన్‌కు అప్పగించారు. గత ఏడేండ్లుగా సామాజిక వర్గాల నేపథ్యం చూసి రాజ్యసభ సభ్యులను ఎంపిక చేస్తున్న ప్రభుత్వం ఒక్క మాదిగకు కూడా అవకాశం ఇవ్వకుండా వివక్ష చూపెట్టింది. తెలంగాణ ఉద్యమంలో ఆవగింజంత త్యాగం లేని సంతోష్ కుమార్ రాజ్యసభకు అర్హుడిగా కనిపించారు గానీ, తెలంగాణ కోసం పదవులు త్యాగం చేసి పాలక పార్టీని వదిలి వచ్చిన మంద జగన్నాథం లాంటి మాదిగ నేతలు మాత్రం అర్హులు కాలేకపోయారు. బంధుత్వానికి ఉన్న విలువ ప్రజాసేవకు, ఉద్యమ త్యాగాలకు లేకుండా పోయింది. రాజకీయ ప్రత్యర్థుల మీద ప్రెస్‌మీట్‌లు పెట్టి మాటలతో ఎదురుదాడి చేయించడానికి, ప్రభుత్వం మీద పోరాటం చేస్తున్న తమ స్వంత జాతి ఉద్యమ నాయకత్వాన్ని దూషించడానికి మాత్రమే ప్రభుత్వం మాదిగ వర్గాన్ని వాడుకుంటున్నది. వెలమ, రెడ్డి ప్రజాప్రతినిధులకు ప్రజలను పాలించే పనిని, మాదిగ ప్రజా ప్రతినిధులకు మాత్రం ప్రభుత్వానికి కావలా కాసే బాధ్యతను అప్పగించడం దుర్మార్గమైన రాజనీతి. పాలక పదవుల్లోకి మాదిగలను చేర్చుకోకపోతే వారి సమస్యలు ఎలా చర్చకు వస్తాయి? వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ఎలా నిర్ణయాలు తీసుకుంటుంది? ఇప్పటి వరకు మాదిగల కోసం ప్రభుత్వంలో ఒకే ఒక్క తీర్మానం జరిగింది. అది కూడా డా.రాజయ్య ఉప ముఖ్యమంత్రి హోదాలో చొరవ తీసుకొని చేయించిన ఎస్సీ వర్గీకరణ తీర్మానం మాత్రమే. ఆ తరువాత ముఖ్యమంత్రి బంజారాహిల్స్‌లో మాదిగ భవన్ నిర్మాణం కోసం, డప్పు చెప్పు పెన్షన్ల కోసం ఎన్నో హామీలు ఇచ్చినప్పటికీ అవి అమలు కాలేదు. గీత, చేనేత కార్మికుల పెన్షన్లపై, వెలమ, కమ్మ భవనాలపై తీర్మానాలు జరిగినట్లు, మాదిగ భవన్, డప్పు, చెప్పు కార్మికుల పెన్షన్ల మీద తీర్మానం జరుగలేదు. వాటిని అమలు చేయాలని అడిగేవారు, ముఖ్యమంత్రితో కనీసం చర్చించేవారు ప్రభుత్వంలో లేకపోవడం వల్లే అవి విస్మరించబడ్డాయి. కనుకనే ప్రభుత్వంలో పాలక పదవుల్లో ప్రాతినిధ్యం ఉండాలని మాదిగలు ఆకాంక్షిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో పన్నెండుమంది మాదిగ ప్రజాప్రతినిధులు ఉన్నారు. వీరిలో ఒక్కరు కూడా మంత్రి పదవికి అర్హులు కారా? ఎంతోమంది నిజాయితీపరులైన మాదిగ మేధావులు ఉన్నారు. వీరిలో ఒక్కరు కూడా వైస్ చాన్సలర్లుగా, టీఎస్‌పీఎస్‌సీ సభ్యులుగా పనికి రారా? తెలంగాణ కోసం పదవుల్ని త్యాగం చేసి ఉద్యమంలో మమేకమైన మాదిగ నేతలు ఉన్నారు. వీరిలో ఒక్కరు కూడా రాజ్యసభకు అర్హులు కాలేరా? మాదిగ సామాజిక వర్గానికి చెందిన సమర్థులైన ఉన్నతాధికారులు ఎందరో ఉన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో ఒక్కరికీ చోటు దొరకడం లేదా? అట్టడుగు సామాజిక వర్గాన్ని లక్ష్యంగా పెట్టుకొని అణచి వేస్తే సాధించేది ఏమున్నది, నియంతృత్వ ప్రభుత్వమనే పేరు తప్ప? ఇప్పుడు ముఖ్యమంత్రి దళితబంధు ద్వారా దళిత సాధికారత సాధించడమే లక్ష్యమని అంటున్నారు. మరి ఈ దళిత సాధికారతలో మాదిగల సాధికారత ఉందా లేదా తేల్చాలి. ప్రభుత్వ వ్యవస్థలో అన్ని రంగాల్లో జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం ఇవ్వకపోతే మాదిగల్లో సాధికారత లేనట్లే కదా? వారికి సాధికారత లేకుండా దళిత సాధికారత ఎట్లా సాధ్యమవుతుంది? దళితబంధు కేవలం ఆర్థిక చేయూతనిచ్చే పథకమే కానీ దానివల్ల సామాజిక అంతరాలు సమసిపోవు. ప్రభుత్వమే పదవుల విషయంలో వివక్ష చూపినప్పుడు సమాజంలో వివక్ష ఎలా తొలగుతుంది? ప్రభుత్వంలోని అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం అనేది ఆత్మ గౌరవ సమస్య. పది లక్షల పైసలు ఇస్తాం కానీ పాలనకు మాత్రం దూరం పెడుతాం అంటే సహించే స్థితిలో మాదిగలు లేరు. దళితబంధు ద్వారా ఆర్థికంగా పైకి తీసుకురావాలి. పాలక పదవుల్లో భాగస్వామ్యం ఇవ్వడం ద్వారా సమాజంలో గౌరవ స్థానాన్ని కల్పించాలి. మాదిగల మీద కేసీఆర్ ప్రభుత్వం మొదటి నుంచి శత్రుత్వ ధోరణి చూపిస్తున్నది. తమకు జరిగిన అన్యాయాలపై ప్రభుత్వం మీద మాదిగలు అనేకసార్లు పోరాటం చేసి ఉండవచ్చు. ఆ పోరాటం సైద్ధాంతికమైనది, శాస్త్రీయమైనదే తప్ప విద్వేషపూరితమైనది కాదని గ్రహించాలి. మాదిగల పాత్ర, మాదిగల త్యాగాలు లేకుండా తెలంగాణ రాష్ట్రం లేదు. మంత్రి వర్గంలో, పాలక పదవుల్లో, సీఎంఓలో, ఇతర పాలక పదవుల్లో మాదిగలను నియమించి ప్రభుత్వంలో తగిన భాగస్వామ్యం ఇవ్వాలి. అదే ధర్మం, ప్రజాస్వామ్యం.

# నిత్య ఆత్మహత్యల నృత్య ఘోష

**(రేపు ప్రపంచ ఆత్మహత్యల నిర్మూలనా దినోత్సవం సందర్భంగా...)**

నేటి కొన్ని అస్తవ్యస్తమైన వ్యవస్థలో ఆత్మహత్య అనే అవస్థ ఒకటి. ఎన్నో జీవితాలు అతలాకుతలం గా మారుతూ, ఏ దారీ లేక అలమటిస్తూ, చివరికి స్మశానమే దారేమో అన్న భ్రమలో పరిభ్రమిస్తూ, తమంతట తామే చావువైపు అడుగులు వేస్తున్నారు. ఆ భ్రమలను తొలగించి జనాలను అవగాహ పరిచి , ఉన్నది ఒకటే జిందగీ అనే నినాదం తో అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణా సంఘం (IASP), ఆధ్వర్యం లో ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) మరియు ప్రపంచ మానసిక అరోగ్య సమాఖ్య (WFMH) ల సహకారం తో ప్రతీ ఏటా సెప్టంబర్ 10 న,2003 నుండి ప్రపంచ ఆత్మహత్యల నివారణా దినం నిర్వహిస్తోంది. ఆత్మహత్యల కి ఏ రంగం కూడా అతీతం కాలేక పోయింది. మన దేశం వ్యవసాయాధారిత దేశం, రైతులు భూమిని నమ్మి, చివరికి దాన్ని అమ్మి చేసేదేమీ లేక పురుగుల మందుతో దాహం, ఎలుకల మందుతో ఆకలి తీర్చుకుంటున్నారు. అలా ప్రతీ ఏటా 7 .4% రైతులు బలవుతున్నారు. ఉద్యోగం రాక, ఉపాధి లేక, కడుపులోకి నాలుగు కూడా పోక, ఏమీ అర్థం కాక చావే శరణ్యమని తలుస్తున్నరు. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో (NCRB) ప్రకారం 2019 లో 2885 మంది నిరుద్యోగ సమస్యతో అత్మబలికి గురయ్యారు. మార్కులు రాక, చదవలేక, పెద్దల లక్ష్యాలు తీర్చలేక సమాదే తీరమని అనుకుంటున్నారు. ఇంట్లో వేధింపులకు గురి అవుతూ, హింసను తట్టుకోలేని వారు బతుకును చాలిస్తున్నారు. ప్రేమ విఫలం అయిందని భరించలేక ఎన్నో జంటలు తుంటలు తుంటాలుగా చేదిరిపోతున్నారు. కుటుంబభారం మోయలేక బతుకు బరువు దింపుకుంటున్నారు , రాజకీయాలు వచ్చిరాక జీవాన్ని కూడా వద్దనుకున్న వారనూ లేకపోలేదు. యువత మత్తుపదార్థాలకు ,మధ్యపానాలకు బానిసలయ్యి మత్తులోనే కన్ను మూస్తున్నరు .ఇలా ప్రేమా, కుటుంబ కలహాలు, రాజకీయం, సినిమా, వ్యవసాయం, నిరుద్యోగం,ఉద్యమాలు, చివరికి ఆర్మీ లాంటి సంరక్షణాదల రంగంలో కూడా ఆత్మహత్యలు మృత్యు నాథం చేస్తున్నాయి 2013-2020 వరకు రక్షదళాలలో మొత్తం 787 మంది ఆత్మహత్యకు గురయ్యారు అని రక్షక దల సహాయక మంత్రి శ్రీపాధ్ యశోనాయక్ తెలిపారు. %ఔనూ% గణాంకాల ప్రకారం ప్రతీ 40 సెకండ్లకి ఒక ప్రాణం అర్థాంతరంగా ఆగిపోతుందని పేర్కొంది. అందులో సగానికి పైగా 18-35 ఏళ్ళలోపు ఉండడం అందరికీ బాధాకరం, ప్రతీ దేశానికి దురదృష్టకరం. అలాగే ఈ విషయం లో ఏ దేశం కూడా ఆత్మ బలిని జయించలేకపోయింది , అన్ని దేశాలకు అంటుకున్న అంటువ్యాధి కన్నా ప్రబలంగా తయారైంది. 2012 లో ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 8 లక్షల మంది ఆత్మహత్యలకు గురయ్యారు. ఇక మనదేశం విషయానికి వస్తే, అధికశాతం యువత కలిగిన మనదేశం ఆత్మహత్యల విషయంలో కూడా ఏమీ తీసిపోలేదు. ఆగ్నేయాసియాలో మన భారతదేశమే ఆత్మహత్యల కేసుల విషయంలో మొదటిస్థానంలో ఉందని చెప్పుకోవడం బాధాకరం. బలవన్మరణానికి పాల్పడ్డ వారిలో 54% మంది 25 సంవత్సరాలకు దిగువ వయసు గలవారే, మొత్తం ఆత్మహత్య లలో 64% పని వయసు(15-49) గలవారే ఇది దేశానికే పెద్ద పోటు. 2012 లో జరిగిన ఆత్మాహుతులలో 89% అక్షరాస్యులే, ఇది మన జాతీయ అక్షరాస్యత కంటే ఎక్కువ ఉండడం గమనార్హం. చదువుకున్న మూర?త్వం రోజు రోజు కి పెరిగిపోతుండటం దేశం జీర్ణించుకోలేని విషయం. ఆత్మహత్యలకు గల కారణాలు పెద్దవని చెప్పలేం, చిన్నవని చెప్పలేం. ఎవరి మానసిక స్థితి వారిది, ఎవరి సమస్యల లోతు వారే అంచనా వేయగలరు. సమస్యల అంచనాల విషయం లో అందరూ ఓడిపోతున్నారు. మానసిక ఆందోళనలు, ఆత్మన్యూనతా భావాలు, అభద్రతా భావాలు, ఒంటరితనం, ఒత్తిడి, తీవ్ర చిరాకు, వంటివి బలవన్మరణాలకు కారణమవుతున్నాయి. సమస్యలకు,పరిష్కారాలకు సంతుల్యత లోపిస్తున్నది. ఇలా చేయడం చట్ట పరంగా నేరం, మానవతా పరంగా మహా పాపం. సెక్షన్ 309 ఆత్మహత్య కు పాల్పడటం నేరంగా గుర్తిస్తుంది. తమ ప్రాణాలు తీసుకునే అధికారం ఎవరికీ లేదని తేల్చి చెప్తుంది. కానీ మెంటల్ హెల్త్ కేర్ ఆక్ట్ (%వీనూ%-17) అనుసరించి అలా చేయడం తప్పు కాదని , వారి మానసిక స్థితి బాగా లేక, ఒత్తిడి వల్ల అలా చేస్తారని, వారికి మనం అండగా ఉండి, అవగాహన కల్పించి, చికిత్స చేయించాలి అని పేర్కొంది. రాజ్యాంగం కూడా స్వేచ్ఛగా బతికే హక్కు ఇచ్చింది, అందులోనే స్వేచ్ఛగా తమ ప్రాణాలను తీసుకునే హక్కు కూడా ఉందని చెప్పకనే చెప్తుంది అని ఉంది. ఏదేమైనప్పటికీ ఎంతటి సమస్యకైనా మన ప్రాణం తీసుకునే అధికారం, శక్తి లేదని,చావు మాత్రం పరిష్కారం కాదని అన్ని వర్గాలు, మానసిక నిపుణులు బల్ల గుద్ది చెప్తున్నారు. ఐక్య రాజ్య సమితి (UNO-1945 )ప్రకారం అన్ని ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే అని పేర్కొంది. అభద్రతా భావం లేకుండా చేయడం లో ఏ దేశ ప్రభుత్వం కూడా గెలవలేక పోయింది. ఉద్యోగ భద్రత, ఆర్థిక భద్రత, మానసిక



ఆరోగ్య నిలయాలు, ఆసుపత్రుల స్థాపన విషయం లో ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం విఫలమైన సందర్భాలు చాలా ఉన్నాయి. అంతర్జాతీయ గణాంకాల ఆధారంగా చూస్తే ఇప్పటికీ కూడా 87% మానసిక చికిత్సా కేంద్రాల కొరత ఉందని తెలిసింది. మరియు సమాజం కూడా బలవన్మరణాల విషయం లో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. సమాజం లో ఎక్కువ మంది వారి కోసం వారు కాకుండా పక్క వాళ్ళ జీవితం ఎలా ఉంది, ఒకరి జీవితం తో తమరి జీవితాన్ని పోల్చుకుని, తమరిని చిన్న చూపు చూసుకుని, పరువు ప్రతిష్ట, కలహాలు, కలంకాలు అని చూసుకుని, ఎవరు ఏమనుకుంటారో, అస్తి విషయం లో, పెళ్లిళ్ల విషయంలో హోదా విషయం లో తక్కువై పోతామని , అప్పులు చేసి మరీ హోదా తగ్గకుండా చూస్తారు. చివరికి అవి తీర్చలేక పైకి ఉరితాడుతో దారి వేసుకుంటారు. మనిషి ఆలోచనా విధానంతోనే సమాజం, సమాజ ప్రవర్తనా విధానంలోనే మనిషి బ్రతుకు ఇలా ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. పరిస్థితులు ఎప్పటికప్పుడు మారుతూ మనల్ని మారుస్తూ ఉంటాయి. వాటికి తగ్గట్టు మనల్ని మారుస్తూ ఉంటేనే జీవితం సాధ్యపడుతుంది, అపాయాలకు తగ్గ ఉపాయాలు లేకపోతే గమనం గతి తప్పుతుంది , డార్విన్ జీవరిణామ సిద్ధాంతం కూడా ఇదే చెప్తుంది. 2019-2020 తో పోలిస్తే 2020-2021 లో ఆత్మహత్యల సంఖ్య పెరిగింది. కరోనా ప్రభావం ప్రపంచమంతా పడింది. లాక్ డౌన్ అందర్నీ బంధించేసింది. కొందరు సోషల్ మీడియా లో మునిగి, మానసిక ఆందోళనకు గురయ్యి ఆలోచనా శక్తి కోల్పోయి ప్రాణాలను కూడా కోల్పోయారు. కానీ ఒకసారి మనం చరిత్రను తిరగేస్తే, దేశ స్వాతంత్ర్యానికి ఎందరో నాయకులు తమ జీవితాంతం జైళ్లలో మగ్గి, యుద్ధాలు చేసి, కుటుంబాలకు దూరంగా ఉండి, చివరికి కొందరు ప్రాణాలను వదిలి దేశాన్ని దక్కించుకుని , దాసోహం నుండి విముక్తి కల్పించారు. ఆశయం గొప్పదైతే అడుగులకు బలం ఉంటుంది. మన ప్రాణం కన్నా ఏ సమస్యా పెద్దది కాదు, బతకాలనే ఆశయమే పెద్దది, సమస్యలు సహస్రం ఉంటాయి. వాటి సాధన కూడా మన చేతుల్లోనే ఉంటుంది అన్న మాట గుర్తు పెట్టుకోవాలి. మన నిజాయితీ, తెలివి, సాధన ఇవేమీ మనల్ని గెలిపించలేనప్పుడు , ఓపిక వహించడం, సహనం తో ఉండడం ఇవి కచ్చితంగా మనల్ని విజయాన్ని అందుకునేలా చేస్తాయి. నిరాశ నిస్పృహల నుండే కొత్త ఆలోచనలకి అడుగులు పడతాయన్న భావజాలాన్ని అనుసరించాలి. మానసిక ఆందోళనకు గురయ్యే వారికి మన లాలన, ప్రోత్సాహం, మాటలు, తోడు, స్నేహం అవసరం, మనకెందుకు లే అని కాకుండా మనకు మనమే తోడు అనే భావం తో ముందడుగు వేయాలి. ప్రజలే ప్రభుత్వం , ప్రభుత్వమే ప్రజలు కాబట్టి , ప్రభుత్వం వీలైనన్ని చర్యలు తీసుకోవాలి. మానసిక ఆరోగ్య కేంద్రాలు, సైకియాటరిస్ట్ ల కన్సల్టేషన్ ను అందుబాటులో ఉంచాలి, ఆత్మహత్యల పై ప్రత్యేక సమలోచనలు, సెమినార్లు నిర్వహించాలి, కిటిక కిటికీ లోని ప్రతీ సంవత్సరం లు ఆత్మహత్యల నిర్మూలన మీద ఉత్తమంగా కృషి చేయాలి. మన దేశం లో కర్ణాటక, త్రిపుర,తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మొదలైన రాష్ట్రాలు ఆత్మహత్యలకు పాల్పడటం లో అగ్రస్థానం లో ఉన్నాయి. ఇలాంటి ప్రదేశాలలో తగిన చర్యలు, అవగాహనా సదస్సులు నిర్వహించి ఉచిత చికిత్సలు అందించాలి. ప్రాథమిక పాఠశాలలో నే విద్యార్థుల పాఠ్యపుస్తాల్లో ఆత్మహత్యల నష్టాలు నిర్మూలన వ్యవస్థ గురించి అవగాహన పరిచేలా చేర్చాలి. WHO సర్వే లో ఒక్కరి ఆత్మహత్య 135 మందిని ప్రభావితం చేస్తుందని తెలిపింది. ఆత్మ బలికి పాల్పడితే ఆ ఒక్కరికి మాత్రమే నష్టం కాదు, చుట్టూ ఉన్నవాళ్ళని కూడా నష్ట పరుస్తోంది అన్న సత్యాన్ని అందరికీ తెలపాలి. ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి, సెల్ఫ్ ఎంప్లయిమెంట్ , డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, రైతు పథకాలు లాంటి వాటిని అభివృద్ధి పరచాలి. చరిత్రలో కులవివక్షతకు గురయ్యి, ఎన్నో అవమానాలను ఎదుర్కొని దేశ సంపదలను సృష్టించారు, దేశ అభివృద్ధికి తోడ్పడ్డారు, ఇప్పుడు వర్తమానంలో మన బాధలు చిన్నవే, ప్రపంచ జనాభా ప్రపంచ సామ్రాజ్యానికి పునాది. అది బలంగా ఉన్నప్పుడే రాబోయే తరాలు మరిన్ని విజయాలు సాధిస్తాయి.

**-ఇంద్రాణి మామిడిపెల్లి**

# 17 వ డివిజన్ లో కరోనా టీకా సెంటర్ ప్రారంభం



బాలాపూర్: సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా పట్ల అప్రమత్తంగా ఉండాలి, టీకా అంటే భరోసా,ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేషన్ మేయర్ పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ లోని కురుమ సంఘ భవనంలో మారి స్వచ్ఛంద సంస్థ బాలాపూర్ వైద్యాధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కరోనా టీకా సెంటర్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... ఈ రెండు రోజులు వీలైన మేరకు బాలాపూర్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లలేని వారు, ఇక్కడే సదుపాయం కలిగిస్తున్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. టీకా అంటే భరోసా, కానీ కరోనా పట్ల అప్రమత్తంగానే ఉండాలని వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. టీకా అందరూ తప్పక వేసుకొని 100 శాతం టీకాలు వేసుకున్న ప్రాంతంగా మొదటిస్థానం లో నిలపాలని ఆకాంక్షించారు. కరోనా టీకాలు ప్రజలవద్దకే తీసుకువచ్చి ఇస్తున్న వైద్యాధికారులకు వారికి సహకరిస్తున్న మారి సంస్థ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, వైద్యాధికారి రావు, నాయకులు జైహింద్, కురుమ సంఘం అధ్యక్షుడు మల్లేష్, మారి సంస్థ కో ఆర్డినేటర్ సాంబశివ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ కార్పొరేషన్ లోన్లు కొరకు అభ్యర్థుల ఎంపిక



మధిర,సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మున్సిపాలిటీ పరిధిలోని షెడ్యూలు తెగలు -ఎస్టి ట్రైకార్ లోన్స్ 2020- 21 మరియు2021- 22 సంవత్సరాలకు సంబంధించి రుణాల కొరకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న ఎస్టీ అభ్యర్థులను టౌన్ సెలక్షన్ కమిటీ వారు అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగింది. ఈ సెలక్షన్ కమిటీలో మున్సిపల్ కమిషనర్,బ్యాంక్ మేనేజర్లు, ఎస్టీ కార్పొరేషన్ల నుండి స్పెషల్ ఆఫీసర్ ,పట్టణ మహిళా సమైక్య అధ్యక్షురాలు వీరి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత ,కమిషనర్ అంబటి రమాదేవి ఎస్ బి ఐ, యు బి ఐ ,డి సి సి బి బ్యాంక్ మేనేజర్లు ,ఎస్టి కార్పొరేషన్ నుండి స్పెషల్ ఆఫీసర్ ,మెప్మా మరియు అభ్యర్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎంపీటీసీ లతో వినాయక చవితి దృశ్య అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్ ఐ మురళీధర్ రాజ్



దంతాలపల్లి/ప్రజాపాలన :మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో వివిధ గ్రామాల సర్పంచ్ లతో మరియు ఎంపీటీసీ లతో గణేష్ ఉత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కోవిడ్ నిబంధనలను ఎవరు అతిక్రమించకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఉచ్ఛవాలు జరుపుకోవాలని ఉత్సవాల ఏర్పాటుకై గ్రామంలో ఉన్న ప్రజాప్రతినిధులు, పెద్దలు,పర్యవేక్షణలోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నియమ నిబంధనల ను ఎవరు అతిక్రమించకుండా గణేష్ ఉత్సవ లు జరుపుకోవాలని స్థానిక యస్ ఐ మురళీధర్ రాజ్ అన్నారు.

## శశికళకు మరో భారీ షాక్: రూ.వంద కోట్ల ఆస్తులు సీజ్

చెన్నై: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత నెచ్చెలి వీకే శశికళకు మరో భారీ షాక్ తగిలింది. ఆమెకు సంబంధించిన వంద కోట్ల ఆస్తులను ఆదాయపు పన్ను విభాగం జప్తు చేసింది. బినామీ లావాదేవీల చట్టం కింద బుధవారం ఆమెకు సంబంధించిన 11 ఆస్తిపాస్తులను ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. చెన్నై శివారులోని పయ్యనూర్‌లో ఉన్న ఆస్తులను ఐటీ విభాగం సొంతం చేసుకుంది. జయలలిత ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 1991-1996 మధ్య 24 ఎకరాలు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. కోర్టు ఆదేశాల మేరకు ఐటీ విభాగం చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. తాజాగా స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ అప్పట్లో రూ.20 లక్షలు ఉండగా ఇప్పుడు దాని విలువ ఏకంగా రూ.100 కోట్లకు చేరింది.

ఆస్తిపాస్తుల జప్తు ఇలా..

చెన్నైలో శశికళకు సంబంధించిన 65 ఆస్తులను గతేడాది ఐటీ అటాచ్ చేసింది.

2019లో రూ.1,600 కోట్ల ఆస్తులను కూడా స్వాధీనం చేసుకున్నారు.

2017లో 187 ఆస్తులపై తనిఖీలు జరిగాయి. రూ.1,430 కోట్ల పన్ను చెల్లించలేదని శశికళపై అభియోగాలు ఉన్నాయి.

1991 జూలై నుంచి ఏప్రిల్ 1996 వరకు శశికళ బంధువు ఇళవరసి, వీఎన్ సుధాకరన్ పేర్ల భారీగా ఆస్తుల కొనుగోళ్లు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి.

66 ఏళ్ల శశికళ 2017 ఫిబ్రవరిలో జైలుకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఫిబ్రవరిలో జైలు నుంచి శశికళ విడుదలవడంతో తమిళనాడులో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. అక్రమాస్తుల కేసులో ఇంకా ఆమెపై విచారణ కొనసాగుతోంది. ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె కీలక పాత్ర పోషిస్తుందని అందరూ ఊహించగా అనూహ్యంగా ఆమె రాజకీయ సన్యాసం ప్రకటించి సంచలనం సృష్టించారు. ప్రస్తుతం ఆమె మళ్లీ రాజకీయాల్లోకి రావాలని భావిస్తున్నట్లు ఇటీవల జరిగిన పరిణామాలను చూస్తుంటే తెలుస్తోంది.

## కోవిడ్ నిబంధనలను పాటిస్తూ గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి



మేడిపల్లి, సెప్టెంబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి) :కోవిడ్ నిబంధనలను పాటిస్తూ, గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఉప్పల్ పోలీస్ స్టేషన్ సిఐ గోవింద్ రెడ్డి పేర్కొన్నారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రామంతపూర్ శాఖ ఆధ్వర్యంలో గణేష్ మండప నిర్వాహకుల సమావేశం అరోరా కళాశాల ప్రాంగణంలో రామంతపూర్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తిండేరు హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి, ఎస్ ఐ జయరాం రెడ్డి మరియు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ రేవెల్లి రాజు, కన్వీనర్ ఆర్.వి. శేఖర్, కోఆర్డినేటర్ చెన్నోజు హరీష్, పాండయ్య తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో తిండేరు హనుమంతరావు మాట్లాడుతూ రామంతపూర్లో గత 27 సంవత్సరాలుగా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఉప్పల్ సీఐ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ రామంతపూర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు వినాయక ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండప నిర్వాహకులను సమన్వయపరిచి సంస్కృతి సంప్రదాయాలతో వేడుకలను నిర్వహిస్తున్నారని ప్రశంసిస్తూ, మా పోలీస్ డిపార్ట్మెంట్ కూడా అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రమేష్, వూరె నాగేష్ గుప్త, సోమ శ్రీనివాస్, సత్యనారాణ, శ్రీకాంత్, సాయినాథ్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖలు ఎన్నిక



సెప్టెంబర్ 08 వలిగొండ ప్రజాపాలన ప్రతినిది మండల కేంద్రంలోని గణేష్ ఫంక్షన్ హాల్ లో బుధవారం టిఆర్ఎస్ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా గ్రామ శాఖలను ఎన్నుకున్నారు. పట్టణ శాఖ అధ్యక్షులుగా ఎమ్మె లింగస్వామి,ప్రధాన కార్యదర్శిగా దొంతరబోయిన నరేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. అనంతరం మండలంలోని పులిగిల్ల గ్రామ శాఖ అధ్యక్షులుగా బుగ్గ మల్లేష్,ప్రధాన కార్యదర్శిగా వడ్డేమాన్ శ్రీనివాస్,అక్కంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా నిమ్మల శ్రీనివాస్,2వ సారి ప్రధాన కార్యదర్శిగా శంకరి సురేష్,నేమిలికాల్వ గ్రామ శాఖ అధ్యక్షులుగా వంగాల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా వంగాల నాగరాజు,దుప్పల్లి గ్రామశాఖ అధ్యక్షులుగా బాలగొని భిక్షం,ప్రధాన కార్యదర్శిగా నీల రవి లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల పార్టీ అధ్యక్షులు డేగల పాండు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కొనపురి కవిత రాములు,ఎంపిటిసిలు పలుసం రమేష్,పలుసం అండాలు నర్సయ్య, సర్పంచులు జక్క వెంకట్ రెడ్డి,గుడిసె రాజేశ్వరి నర్సింహా,వంగాల భిక్షపతి, నాయకులు గంగదారి రాములు,మామిడ్ల రత్నయ్య,ఐటిపాముల ప్రభాకర్,సత్యనారాయణ,రవీంద్ర,ఎడవెల్లి శాంతి కుమార్,కట్టెల నర్సయ్య,పబ్బు స్వామి,కళ్లెం మారయ్య,సోమనబోయిన రమేష్,పోలేపాక సత్యనారాయణ,మల్లారెడ్డి,కృష్ణారెడ్డి, కొమురయ్య,శ్రీనివాస్, భిక్షపతి,శ్రీశైలం,గడ్డం దశరథ,బెజ్జనబోయిన మహేష్,బొల్ల మహేష్,మనిమద్దె రాములు,నీల స్వాతి,బాలగొని ముత్తయ్య,ఎలుగు బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అఫ్గన్‌లో కొత్త ప్రభుత్వం.. ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించిన వ్యక్తి హోం మంత్రి!

### తాలిబన్ వర్గాలకే ప్రభుత్వంలో ప్రాధాన్యత అంతర్జాతీయ సమాజం సూచనలు బేఖాతరు 33 మందితో క్యాబినెట్ ప్రకటించిన తాలిబన్

అఫ్గనిస్థాన్, సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి:అఫ్గనిస్థాన్‌లో సర్కారు ఏర్పాటు విషయంలో మల్లగుల్లాలు పడిన తాలిబన్లు.. ఎట్టకేలకు ఊహాగానాలకు తెరదించారు. తాత్కాలిక ప్రభుత్వాన్ని ప్రకటించిన తాలిబన్లు.. 'రహబరీ శూరా' విభాగం అధినేతగా ఉన్న ముల్లా మొహమ్మద్ హసన్ అఖుంద్‌ను ప్రధానిగా ప్రకటించారు. మరో అగ్రనేత ముల్లా అబ్దుల్ ఘనీ బరాదర్ డిప్యూటీ ప్రధానిగా నియమితులయ్యారు. మొత్తం 33 మంది సభ్యులతో కూడిన తాత్కాలిక క్యాబినెట్ ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. అమెరికా సైన్యాలతో పోరాటంలో క్రియాశీలకంగా వ్యవహరించిన అగ్ర నేతలకే కీలక పదవులు దక్కడం విశేషం.తాలిబనేతర నేతలకు ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పించాలంటూ అంతర్జాతీయ సమాజం చేసిన సూచనలను బేఖాతరు చేశారు. హక్కానీ నెట్‌వర్క్ ఉగ్రసంస్థ అధినేత సిరాజుద్దీన్ హక్కానీకి అత్యంత కీలకమైన హోం శాఖ బాధ్యతలు అప్పగించారు. మహిళలకు కనీసం చోటు దక్కలేదు. అఫ్గన్‌లో నూతన ఇస్లామిక్ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటయినట్టు తాలిబన్ అధికార ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ ప్రకటించారు.క్యాబినెట్ కూర్పు ఇంకా పూర్తికాలేదు. ఇది తాత్కాలికమే. దేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలకూ మంత్రిమండలిలో చోటుకల్పించేందుకు ప్రయత్నిస్తాం' అని ఆయన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. తాజా ప్రభుత్వంలో హజారా వర్గానికి చోటు దక్కలేదు. కాందహార్‌కు చెందిన ముల్లా హసన్.. 1996-2001 మధ్య అఫ్గాన్‌లో తాలిబన్ ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు. తాలిబన్ ముఠాలోని నాయకత్వ మండలి 'రహబరీ శూరా' విభాగానికి 20 ఏళ్లుగా ముల్లా హసన్ నేతృత్వం వహిస్తున్నారు.అంతర్జాతీయ ఉగ్రవాది హక్కానీ నెట్‌వర్క్ అధినేత సిరాజుద్దీన్ హక్కానీ అఫ్గన్ అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రిగా నియమితులయ్యారు. తాలిబన్లతో పాటు అల్-ఖైదాతో అతడికి సన్నిహిత సంబంధాలున్నాయి. అతడిపై అమెరికా ఇప్పటికే 50 లక్షల డాలర్ల రివార్డు ప్రకటించింది. అఫ్గన్‌లో అమెరికా, నాటో దళాలపై జరిగిన పలు బాంబు దాలు వెనుక సిరాజుద్దీన్ హస్తం ఉంది. 2008లో అప్పటి అఫ్గన్ అధ్యక్షుడు హమీద్ కర్జాయ్‌ని హత్య చేసేందుకు కుట్ర పన్నినవారిలో ఈయన ఒకరు కావడం గమనార్హం.



## కాంగ్రెస్ పార్టీ మరింత ప్రతిష్ట చేస్తాం: మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ యువకులు, మంచాల మండల్ అంబోత్ తండాకు చెందిన 12 మంది టిఆర్ఎస్ పార్టీ క్రియాశీల కార్యకర్తలు నిరంజన్ రెడ్డి సేవా కార్యక్రమాలు మరియు అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరారు, నిత్యం ప్రజల్లో ఉంటూ ,ఆపద సమయాలలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అనునిత్యం ప్రజా సేవే లక్ష్యంగా ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున అన్నారు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని పార్టీలో చేరిన సందర్భంగా యువకులు తెలిపారు, అనంతరం మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల సంక్షేమం లక్ష్యంగా నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలందరికీ సేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన యువకులు ఆంబోతు హరి నాయక్, మోహన్ నాయక్, కుమార్ ,బిక్షపతి, వేణు, రాజ్ కుమార్, సురేష్ ,వెంకటేష్ , ప్రవీణ్, సుధాకర్,హరి తదితరులున్నారు.

## గిరిజన సంప్రదాయ పండుగ తీజ్: ఎంపీపీ నర్మద లచ్చిరాం నాయక్



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి :,ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని మంచాల మండలం బోడకొండ గ్రామంలో లంబాడీల పవిత్ర సాంప్రదాయ తీజ్ పండుగ ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ నర్మదా లచ్చిరాం నాయక్ మాట్లాడుతూ " లంబాడి జాతి వళ్ళని బంజారా లుగా పిలుస్తారని, భారతదేశ వ్యాప్తంగా ఉన్నటువంటి లంబాడీలు మాట్లాడే ఒకే భాష అని,ఈ పవిత్రమైన తీజ్ పండుగను 11 రోజులు జరుపుకుంటామని తెలిపారు. ఇంటి ముందు ఏర్పాటు చేసిన ఒక పందిరి పైన గోధుమలు, మట్టిని ఓ బుట్టలో తీసుకొని 11రోజులు ఉంచుతారాని తెలిపారు. గ్రామ కశ్రం నాయక్ మాట్లాడుతూ "శివలాల్ మహారాజ్ తమ కుల గురువు అని, అతని తల్లి అయిన మరియమ్మ యాడి ఆదేశాల ప్రకారం లంబాడి జాతి వాళ్ళు అందరూ సుఖసంతోషాలతో, ధనధాన్యాలతో వర్ధిల్లాలని తీజ్ పండుగను ప్రారంభించారు. పెళ్లికాని అమ్మాయిలు ఉపవాస దీక్షతో దీని 11 రోజులు భక్తి శ్రద్ధలతో ఆచరిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాన్య నాయక్, లచ్చి రామ్ నాయక్, శ్రీధర్ నాయక్, కే బాల్ రామ్, పాల్గొన్నారు,

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ నూతన కమిటీ ఎన్నిక



బాలాపూర్:సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి: మహా గణనాథుని భక్తి శ్రద్ధలతో పూజించి, గణేశుని కృప కాలనీవాసులకు అనుగ్రహం కలిగించినట్లు కమిటీ భాగ్య నగర్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్ణయించుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో భాగ్యనగర్ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ భగవంతరావు, ఉపాధ్యక్షులు శశిధర్ రావు, నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ కీసర గోవర్ధన్ రెడ్డి గార్ల సమక్షంలో భాగ్యనగర గణేష్ ఉత్సవ కమిటీ నూతనంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు కోడేరు సోమేశ్వర్, ఉపాధ్యక్షులుగా పసునూరి బిక్షపతి చారి, ప్రధాన కార్యదర్శిగా ముత్తంగి కరుణానిధి, కోశాధికారిగా చప్పిడి జంగారెడ్డి, కార్యదర్శులగా ఏ బీమ్ రాజ్, పల్లె జంగయ్య గౌడ్, జటావత్ రవి నాయక్, కీసర హరినాథ్ రెడ్డి, కమిటీ సభ్యులు జగన్ ముదిరాజ్, డి సురేష్ , గోపి యాదవ్, ఎం. సుధాకర్,పి. వేణుగోపాల్ రెడ్డి, జి శ్యామ్ కుమార్,కే. శ్యాంసుందర్, గుర్రం మల్లారెడ్డి, శూర కర్ణ రెడ్డి, లతో భాగ్య నగర్ గణేష్ ఉత్సవ కమిటీ నూతనంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ... గణేష్ మండపం నిర్వాహకులకు ఏలాంటి ఇబ్బందులు ఉన్న భక్తులు గణేష్ ఉత్సవ కమిటీ కి తెలుపగలరని కోరారు.

## రోడ్డు మరమ్మతులు చేయిస్తున్న ఎస్ఐ



సెప్టెంబర్ 08 వలిగొండ ప్రజాపాలన ప్రతినిది మండల పరిధిలోని నాగారం ఖమ్మగూడెం మధ్యలో ఉన్న రోడ్డు ఇటీవల కురిసిన వర్షానికి కోతకు గురై ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించి స్థానిక ఎస్ఐ రాఘవేందర్ గౌడ్ స్పందించి వెంటనే మట్టి పోయించి డోజర్లతో లెవెల్ చేయించి ప్రమాదాలు జరగకుండా రోడ్ మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ వర్షాల వల్ల రోడ్లపై గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వస్తే రోడ్డు మరమ్మతులు చేయించి ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని ఆయన అన్నారు.

# కుల వృత్తులను ప్రోత్సహించడమే లక్ష్యం

**విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



వికారాబాద్ బ్యూరో 08 సెప్టెంబర్ ప్రజాపాలన : కుల వృత్తుల వారిని ప్రోత్సహించి ఆర్థికంగా ఎదిగేందుకు సిఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా పరిధిలోని కోట్ పల్లి ప్రాజెక్ట్ లో 5 వ విడత చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. జడ్పీ చైర్ పర్సన్ సునీత రెడ్డి, ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, పైలట్ రోహిత్ రెడ్డి, కాలే యాదయ్య, కలెక్టర్ నిఖిలతో కలిసి చేపలు వదిలే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రాష్ట్రంలో 30 వేల చెరువులు, రిజర్వాయర్లలో 93 కోట్ల చేప పిల్లలను వదిలే కార్యక్రమం ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. 89 కోట్ల ఖర్చుతో రాష్ట్ర వ్యాప్తంగా చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఉద్ఘాటించారు. 25 కోట్ల రూపాయల వ్యయంతో 10 కోట్ల రొయ్య పిల్లలను 200 నీటి వనరుల్లో విడుదల చేశామని వివరించారు. కుల వృత్తుల బలోపేతం చేయటానికి, వారు ఆర్థికంగా ఎదగటానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. చేపలు, గొర్రెల పంపిణీతో ఆయా కుల వృత్తుల వారికి అండగా ప్రభుత్వం నిలిచిందని చెప్పారు. గతంలో చేపల కోసం ఆంధ్ర మీద ఆధార పడే వాళ్ళం, నేడు ప్రభుత్వం తీసుకున్న చర్యలతో తెలంగాణలోనే పెరిగిన మత్స్య సంపదని కొనియాడారు. మిషన్ కాకతీయ తో చెరువులన్ని జలకళలను సంతరించుకున్న వాటిలో చేప పిల్లలను వదులుతున్నామని వివరించారు. కాళేశ్వరం పూర్తితో దాని కింద ఉన్న చెరువులు నిండి భూగర్భ జలాలు ఉబికి వస్తున్నాయని స్పష్టం చేశారు. 2016 వ సంవత్సరం లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. చెరువులను జియో ట్యాగింగ్ చేయడంతో చేప పిల్లల కౌంటింగ్, నాణ్యత పై నిరంతర పర్యవేక్షణ జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 500 ఔట్ లెట్ల ఏర్పాటు చేసి తద్వారా తెలంగాణ బ్రాండ్ పేరుతో చేపల విక్రయాలు, చేపల వంటకాలు అందుబాటులో కి వస్తాయని తెలిపారు. తాండూరు, వికారాబాద్ నియోజకవర్గాలలో ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ కు సూచించారు. కోట్ పల్లి లో త్వరలో టూరిజం బోట్లు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. బెస్త, ముదిరాజ్, మృత్సకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. ఐదేళ్లు గా 208 కోట్ల రూపాయల పై చిలుకు నిధులను ఖర్చు చేస్తే, 30 వేల కోట్ల ఆదాయం రావడం సంతోషించదగిన విషయమన్నారు. 15 లక్షల మెట్రిక్ టన్నుల చేపలు ఉత్పత్తి జరిగిందని వివరించారు. జిల్లాలో 447 మందికి కోటి 40 లక్షల రుణాలు ఇచ్చామని పేర్కొన్నారు. గత ఏడాది రాష్ట్రంలో 51 కోట్ల 80 లక్షలు ఖర్చు చేసి 18,335 నీటి వనరుల్లో 68 కోట్ల 52 లక్షల చేప పిల్లలను వదిలామని స్పష్టం చేశారు. 8 కోట్ల 61 లక్షలు ఖర్చు చేసి 93 నీటి వనరుల్లో 4 కోట్ల రొయ్య పిల్లలను గత ఏడాది చెరువుల్లో వదిలామని ఉద్ఘాటించారు.

వికారాబాద్ జిల్లాలో 105 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు వాటిలో 4429 మంది సభ్యులు ఉన్నారని వివరించారు. జిల్లా లో 775 చెరువులు ఉండడం అభినందనీయమన్నారు. 100 శాతం రాయితీ పై రిజర్వాయర్లు, ప్రాజెక్ట్ లు, చెరువులలో చేప పిల్లలను వదిలే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో గత సంవత్సరం 79.33 లక్షల చేప పిల్లలను ఒక చేప 47 పైసల చొప్పున 34 లక్షల 22 వేలు వెచ్చించి చెరువుల్లో వదలడం జరిగిందని చెప్పారు. ప్రస్తుత సంవత్సరం కోటి 14 లక్షలు చిన్న సైజ్ చేప పిల్లలు, 25 లక్షల పెద్ద సైజ్ చేప పిల్లలను 775 చెరువుల్లో వదలడం జరుగుతుందన్నారు. కోట్పల్లి లో ఒక లక్ష చేప పిల్లలను వదిలామన్నారు. మరో 9 లక్షల చేప పిల్లలను విడతల వారీగా వదలనున్నామని వివరించారు.

**స్కై మెడిసిన్స్ కార్యక్రమం ప్రారంభం :**

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాథిత్య సింధియా, రాష్ట్ర మునిసిపల్, ఐ టి పరిశ్రమల శాఖ మంత్రి కే టి ఆర్ ఈ నెల 11 న వికారాబాద్ రానుండటం తో ఎస్ పి కార్యాలయ గ్రౌండ్ ను ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, కాలే యాదయ్య, పైలట్ రోహిత్ రెడ్డి, కలెక్టర్ నిఖిల, ఎస్ పి నారాయణలతో కలిసి పరిశీలించిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. ఈ నెల 11 న వికారాబాద్ జిల్లాలో ప్రయోగాత్మకంగా డ్రోన్ ల సహాయం తో పిహెచ్సి లకు మందులు, వాక్సిన్ పంపిణీ చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు. సభా స్థలి, డ్రోన్ లు ఎగిరే ప్రాంతం, మీడియా గ్యాలరీలను పరిశీలించి కలెక్టర్ కు పలు సూచనలు చేసిన మంత్రి. అంతకుముందు అనంతగిరి రోడ్డులోని 100 పడకల ఆస్పత్రిని సందర్శించి, ఆర్టిపిసిఆర్ సెంటర్ ప్రారంభించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించారు. దేశ వ్యాప్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుండటం తో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు.



## అభివృద్ధి గ్రామం గా తీర్చిదిద్దుతాం

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండల్ పోల్కంపల్లి గ్రామంలో బుధవారం రోజు పోల్కంపల్లి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామాలు మాన్యగూడెం,ఎన్గ ల్ గూడెం, జాజొనిబావి వద్ద గ్రామ పంచాయతీ నిధుల నుండి అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ చెరుకూరి అండాలుగిరి ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెరుకూరి మంగ రవీందర్,మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి శేరిఫ్, వార్డు సభ్యులు స్వరూపయాదయ్య,బాలమణి శ్రీను, మన్నెమ్మబాబయ్య,మహేష్, శోభ నర్సింహారెడ్డి,యాదిరెడ్డి,మల్లమ్మ నర్సింహా, మహేందర్ రెడ్డి, లింగ స్వామీ తదితరులు పాల్గొన్నారు.

## కంకణాల పద్మ రెడ్డి పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కుంభాల రాజేష్**



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్08, ప్రజాపాలన :బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కంకణాల పద్మ రెడ్డి పై ఎస్సీ, ఎస్టీ , అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మాల మహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కుంభాల రాజేష్, సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం సిద్దార్థ రాంమ్మూర్తి లు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ని ఐబి గెస్ట్ హౌజ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలెఖరుల సమావేశంలో మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం, సబ్బండా వర్గాల ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికైన ఒక దళిత ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కంకణాల పద్మ రెడ్డి అవమానకరంగా మాట్లాడారని అన్నారు. దుర్గం చిన్నయ్య ఎమ్మెల్యే కావడం తను పెట్టిన భిక్ష అని ఆరోపిస్తూ పద్మారెడ్డి దళితుల ఆత్మగౌరవాన్ని అవమాన పరిచారని మండిపడ్డారు. తనకేమైనా కాంట్రాక్టు బిల్లులు వచ్చేది వుంటే దానికి సంబంధించిన అధికారులను అడగాలి తప్ప అగ్రకుల అహంకారం తో నీ నోటికి వచ్చినట్లు మాట్లాడటం సరికాదని అన్నారు. దుర్గం చిన్నయ్య ఎవరి భిక్ష ద్వారా ఎమ్మెల్యే కాలేదని , భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ఆధారంగా ఒక వెనుకబడిన జాతిని గుర్తించి టిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇస్తే బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే అవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బొజ్జ శరత్, కుసుమ మధు సుధన్,ఎర్రోళ్ళ నరేష్,నారమల్ల పురుషోత్తం,గోసిక మనోజ్, అంగూరి సుభాష్, పట్నం చక్రధర్,దుగుట కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



బెల్లంపల్లి సెప్టెంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి పట్టణంలో మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, చదువుల తల్లి సావిత్రి బాయి పూలే,ల విగ్రహాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర బి సి వి ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లి సాగర్, ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్, రాజేంద్ర ప్రసాద్ ఆర్డీవోకు సమర్పించిన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. బుధవారం నాడు వినతి పత్రం ఇచ్చిన తర్వాత వారు మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పేరుగాంచి, నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం అణగారిన వర్గాలలో చైతన్యాన్ని నింపిన ఆ రోజుల్లోనే చదువుకోవాలని నినదించి ఎన్నో అవమానాలను, కష్టాలను, ఎదుర్కొని మహిళా పాఠశాలను స్థాపించి చదువు తోటి మహిళలకు సమాజంలో సముచిత న్యాయం జరుగుతుందని చెప్పిన త్యాగమూర్తులని అన్నారు. వారు చదువు చెప్పడం తో పాటు ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్విరామంగా నిర్వర్తించి వారి జీవితాలను ప్రజల కొరకే అంకితం చేసిన ఆదర్శ మూర్తులు అని అన్నారు. భావితరాలకు ఆదర్శంగా నిలిచిన ఆదర్శ దంపతులు మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, విగ్రహాలను బెల్లంపల్లి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నందు | ఎర్రుపాలెం | 7416156349 |


## ఆపదలో ఆదుకున్నవాడే ఆప్తుడు

**చేవెళ్ళ మాజీ ఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి**



వికారాబాద్ బ్యూరో 08 సెప్టెంబర్ ప్రజాపాలన : భారీ వర్షాలతో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చెరువులు కుంటలు నిండు కుండలను తలపిస్తున్నాయి. నాసిరకమైన రోడ్ల నిర్మాణంతో వరద ఉధృతికి కొట్టుకొని పోయాయి. వాగులకు సమీపంలో ఉన్న గ్రామాల ప్రజల రాకపోకలు స్థంభించాయి. అత్యవసర పరిస్థితుల్లో వాగులను దాటే క్రమంలో వరద ప్రవాహంలో కొట్టుకొనిపోయి మృత్యువాత పడుతున్నారు. వాగుల్లో కొట్టుకొని పోయేవారు ఈత వచ్చిన వారు మాత్రమే బతికి బట్టకడుతున్నారు. ఈత రానివారు యమలోకానికి ప్రయాణమవుతున్నారు. వరద ఉధృతిని సరైన అంచనా వేయలేక వాగు దాటే ప్రయత్నంలో అతి విశ్వాసంతో ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. వరదల్లో కొట్టుకొనిపోయే వారిని, మృతి చెందిన శవాలను ఒడ్డుకు చేర్చే గజ ఈతగాల్ల అవసరం అత్యంతావశ్యకం. వికారాబాద్ జిల్లా పరిధిలో జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ యువకులకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ ఇప్పిస్తున్నారు. కోటపల్లి ప్రాజెక్ట్ వద్ద లైఫ్ గార్డ్స్ గా పని చేస్తున్న యువత ఆపత్కాలంలో ఆపన్న హస్తం అందిస్తున్నారు. రాయల్ లైఫ్ సేవింగ్ సొసైటీలో శిక్షణ పొంది ప్రొఫెషనల్ లైఫ్ గార్డ్స్ గా తమ సేవలను అందిస్తున్నారు. వరద ప్రమాదాలు జరిగినప్పుడు మేము ఉన్నామని బాధిత కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తున్నారు. వరదల కారణంగా జిల్లాలోని తిమ్మాపూర్ వాగులో కొత్త పెళ్ళి జంటలోని నవ వధువుతో పాటు మరో ఇద్దరు మృతి చెందారు. వికారాబాద్ డిఎస్పి సంజీవరావు ఫోన్ కాల్ పిలుపు మేరకు జెకెఎంఆర్ కో ఆర్డినేటర్ సార రాములు వెంటనే స్పందించి లైఫ్ గార్డ్స్ చక్కల శ్రీనివాస్, జీడిగింజల శ్రీనివాసులను సంఘటన స్థలానికి హుటాహుటిన పంపారు. వరదలో గల్లంతైన ప్రయాణీకుల కోసం రెండు రోజులు వెతికారు. వరద ప్రవాహంలో సుమారు 7 కి.మీ.దూరం వరకు వెతికారు. బంట్వారం మండలం బార్వాద్ గ్రామ సమీపంలో ముగ్గురి మృతదేహాల ఆచూకి లభ్యమయ్యింది. ధారూర్ మండల పరిధిలోని దోర్నాల్ వాగులో ఇద్దరు గల్లంతయ్యారని ధారూర్ ఇన్ స్పెక్టర్ ద్వారా జెకెఎంఆర్ కో ఆర్డినేటర్ సార రాములుకు సమాచారం వచ్చింది. వెంటనే స్పందించి లైఫ్ గార్డ్ మల్లేశం కు ఫోన్ చేశారు. లైఫ్ గార్డ్స్ మల్లేశం, దశరథం, రవీందర్, రాజు, లింగమయ్య, శేఖర్, గోవర్ధన్ శ్రీకాంత్, సత్యనారాయణ లు కలిసి వెతకగా మృతి చెందిన గోరయ్య మృతదేహం లభించింది. అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు లైఫ్ గార్డ్స్ యువకులను వేనోల్లతో అభినందించారు. యువత శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉంటే సాధించలేని పని ఉండదని నిరూపించారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు వేము రాములుకు ఘన సన్మానం



మధిర సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మండలం మాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగుభాష ఉపాధ్యాయులు వేము రాములుకు 2020 - 2021 విద్యా సంవత్సరానికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఎంపికైన సందర్భంగా జిల్లా విద్యాశాఖ తరపున మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీ వై ప్రభాకర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వృత్తిపట్ల అంకిత భావంతో పని చేసినప్పుడు గుర్తింపు అనేది తప్పకుండా వస్తుందని, అలాంటి అంకితభావం కలిగిన వారు వేము రాములు అని చెప్పారు విద్యార్థులకు పాఠాలతో పాటు కవితలు నాటికలు తాను రాయడమే కాకుండా, విద్యార్థుల చేత రాయిస్తున్నారని, ఇలాంటి అవార్డులు రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు పొందాలని ఆకాంక్షించార గ్రామ సర్పంచి మేడిశెట్టి లీలావతి మాట్లాడుతూ మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మేడిశెట్టి రామకృష్ణారావు ఎంపీటీసీ అడపాల వెంకటేశ్వర్లు పాఠశాల ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు, కొలగాని ప్రసాదరావు, మేడిపల్లి శ్రీనివాసరావు,కంచి పోగు ఆదాం, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, మహమ్మద్ చాంద్ బేగం, వేములపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయం గురించి గొంతు ఎత్తిన ఉద్యోగులు

**ప్రింట్,ఎలక్ట్రానిక్ మరియు సోషల్‌మీడియా మిత్రులకు జై భీం**

హైదరాబాద్ సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి: మిత్రులారా! గత కొన్నాళ్లుగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల యొక్క ఎదుగుదల ఓర్వలేని కొందరు ప్రభుత్వ పెద్దలు, అధికారులు కుట్ర వన్ని రాజ్యాంగం ఇచ్చిన ప్రమోషన్లలో రిజర్వేషన్లు తీసేస్తున్నారు. ఆ క్రమంలోనే కొన్ని పాత కోర్టు కేసులను ఉటంకిస్తూ అత్యవసర జి.ఓ.లనిచ్చి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల హక్కులు లాక్కుంటున్నారు. సెక్రటేరియట్ ఉద్యోగులకు జరిగిన నష్టం అన్ని డిపార్ట్మెంట్లకు జరక్క ముందే మేల్కొని ఒకవైపు న్యాయ పోరాటం చేస్తూనే ఒక ఉద్యోగశక్తి ప్రదర్శన చేయాలని ఆలోచన చేస్తున్నాం. అందుకు అన్ని డిపార్ట్మెంట్స్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘాలంతా ఒక జేఏసీ గా ఏర్పడి పోరాటం చేయడానికి నిర్ణయించాం.

రేపు మధ్యాహ్నం 1 గంటలకు జరగబోయే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మరియు ప్రభుత్వ రంగ ఎస్సీ మరియు ఎస్టీ ఉద్యోగ సంఘాల జేఏసీ ఏర్పాటు జరుగుతుంది. కావున దయచేసి మీయొక్క అమూల్యమైన సమయాన్ని వెచ్చించి ఈ జేఏసీ ఆవిర్భావ సమావేశాన్ని,మా ఆవేదనను, మాకు జరుగుతున్న అన్యాయాన్ని మీమీ మీడియాలో ప్రచురించాలని , ప్రసారం చేయాలని, ప్రచారం చేయాలని కోరుతున్నాం-

గత 04.09.2021 నాడు జరిగిన తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల జే ఏ సి సమావేశం తీర్మానాలు:

1. 08.09.2021 తేదీ మధ్యాహ్నం 1 గంటలకు JAC-SC&ST Employees' ఆవిర్భావ సమావేశం. Venue: Dr. B. R Ambedkar Spoorti Bhavan, MINT COMPOUND.

2. ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో జరుగుతున్న తీవ్ర అన్యాయాన్ని ఖండిస్తూ అన్ని ఉమ్మడి జిల్లాల్లో ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశానికై పిలుపు.

3. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించడానికి రాజ్యాంగ సవరణ కోసం పోరాటం చేయాలని పిలుపు, అందుకోసం కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి

4. ఎస్సీ ఎస్టీ ప్రజాప్రతినిధులకు మెమోరాండం సమర్పణ

5.ఉద్యోగులపై వివిధ శాఖల్లో జరుగుతున్న వివక్షను, అన్యాయాన్ని కేంద్ర ఎస్సీ కమిషన్ , ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లడానికి JAC ఢిల్లీ పర్యటన

6. అవకాశమొస్తే ప్రభుత్వంతో చివరగా చర్చలు, అంతిమంగా హైద్రాబాదులో 50 వేల మంది ఉద్యోగులతో శక్తి ప్రదర్శన.



## దెందుకూరు ఉప సర్పంచ్ మృతికి టిడిపి ఘన నివాళులు

మధిర సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి:టిడిపి జెండా కప్పి నివాళులర్పించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మధిర మండలం దెందుకూరుగ్రామ ఉపసర్పంచ్ అద్దంకి నాగేశ్వరరావుగారి మృతికి (45)నివాళులు అర్పించి తెలుగుదేశం జెండా కప్పి సంతాపం ప్రకటించిన తెలుగుదేశం నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మధిర రూరల్ టిడిపి అధ్యక్షులు మార్నీడు పుల్లారావు మధిర టౌన్ టిడిపి అధ్యక్షులు మల్లాది హనుమంతరావు దెందుకూరు గ్రామశాఖ అధ్యక్షులు అయితం రామారావు మల్లెల కృష్ణయ్య పువ్వాళ మల్లిఖార్జునరావు నూకవరపు వెంకటేశ్వరరావు అద్దంకి శ్రీనివాసరావు అద్దంకి రామకృష్ణ టిఆర్ఎస్ నాయకులు ఐతమ వెంకటేశ్వరరావు తదితర గ్రామ పెద్దలు నాయకులు కుటుంబ సభ్యులు భార్యను కుమారుడు కుమార్తెను పలుకరించి సంతాపాన్ని సానుభూతిని తెలియజేసారు దివంగత నాగేశ్వరరావుగారు టీడీపీ నాయకుడుగా ప్రజాప్రతినిధిగా అందించిన సేవలను కొనియాడి వారి మృతి పార్టీకి తీరని లోటు అని ప్రకటించారు

## సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి

**కౌన్సిలర్లు మల్లాది వాసు సవిత**



మధిర సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి:పేదలకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉన్నదని టిఆర్ఎస్ జిల్లా నాయకులు లైన్స్ క్లబ్ మధిర చైర్మన్ కౌన్సిలర్లు మల్లాది వాసు సవిత దంపతులు పేర్కొన్నారు. మల్లాది వాసు సవిత దంపతుల పెద్ద కుమారుడు ఎన్ఆర్ఐ మల్లాది యశ్వంత్ చౌదరి జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం మధిర డాక్టర్ వసంతమ్మ మానసిక వికలాంగుల వసతి గృహంలోని మానసిక వికలాంగులకు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక వికలాంగుల్లో ఆత్మస్థైర్యం నింపే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని, అన్నం పరబ్రహ్మ స్వరూపం అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిలారి రవి,అనూష శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



బోనకల్లు, సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి: బోనకల్ పరిధిలోఆళ్లపాడు,రాపల్లి,తూటికుంట్ల గోవిందపురం, పెద్దబీరువలి బ్రాహ్మణపల్లి, లక్ష్మీపురం,బోనకల్ ముష్టికుంట్ల,చొప్పకట్లపాలెం, కలకోట గ్రామాలకు చెందిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారి చొరవతో,ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గారి సిఫారసుతో మంజూరైన 4,64,000/-రూపాయల విలువ చేసే 19 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ అనారోగ్య కారణాల వల్ల చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సందర్భంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నప్పుడు గొప్ప మనసుతో ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను పంచటం చాలా ఆనందకరమైన విషయం అని, గ్రామ మండల నాయకులు కార్యకర్తలు కూడా గ్రామాల్లో ప్రజలకు సేవ చేయాలని ఇంకా తెలియని వారు ఎవరైనా ఉంటే వారిని తెలియచెప్పి సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేసుకునే విధంగా ప్రోత్సహించాలని అన్నారు,

## గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి



ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి:గణేష్ పండుగను పురస్కరించుకొని యాచారం మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్ లో మండలం లోని ప్రజాప్రతినిధుల తో ఉత్సవ నిర్వాహకుల తో యాచారం సిఐ లింగయ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ.. వినాయక నిమజ్జనం ప్రశాంతమైన వాతవరణంలో జరుపుకోవాలని నారు.ఇందులో భాగంగా . ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా గణేశ్ నిమజ్జనాలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అధికారులంతా సమన్వయం తో పని చేయాలన్నారు.చెరువుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలని సర్పంచ్ లను కోరారు హెల్త్ డెపార్ట్మెంట్ అప్రమత్తంగా ఉండాలన్నారు., శాంతి భద్రతల విఘాతం కలగకుండా జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. కోవిడ్ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొప్పు సుకన్య,సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి, హబీబ్, జంగయ్య,పేద్దులు, రమేష్,ఎస్ఐ ప్రభాకర్,వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు ఉత్సవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 08, ప్రజాపాలన :వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటి లో మట్టి వినాయకులను పంపిణీ చేయనున్నట్లువెలుగు ఫౌండేషన్ వ్యవస్థాపకులు అధ్యక్షుడు రామ్ ప్రకాష్ తెలిపారు. వినాయక చవితి వస్తుందంటే రంగు రంగుల గణపతుల విగ్రహాలను తీసుకువస్తుంటారు. గతంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులతో చేసిన వినాయకుడి విగ్రహాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేవారు. పర్యావరణంపై ప్రత్యేకంగా జల కాలుష్యంపై ప్రజలకు అవగాహన పెరగడంతో క్రమంగా మట్టి గణపతి ప్రతిమలను ప్రతిష్టించేందుకు ఇష్టపడుతున్నారు. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి ఆవు పేడతో చేసిన అందమైన వినాయకుడి విగ్రహాలను ఇళ్లలో, పూజా మండపాల్లో ప్రతిష్టిస్తున్నారు. అయితే పర్యావరణ పరిరక్షించేందుకు బంక మట్టి గోమయంతో గణపతులను తయారు చేయిస్తున్నారని ,గత కొన్నేళ్ళుగా ఉచితంగానే మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. . శాస్త్రీయంగా గోవు పాలు, పెరుగు, నెయ్యి, గోమయం, గోమూత్రం అన్ని ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. అదే ఆలోచనతో బంక మట్టి గోమయంతో గణపతులను తయారు చేస్తున్నామని పేర్కొన్నారు. పురాతన ప్రక్రియను అనుసరించి ఆవుపేడతో రకరకాల సైజుల్లో వినాయకుడి అందమైన విగ్రహాలను తయారు చేసి ఉచితంగానే భక్తులకు అందజేస్తున్నామని చెప్పారు . కళాకారులు ఎంతో శ్రమించి గోమయ గణేశ విగ్రహాలను రూపొందిస్తున్నా రన్నారు. ఇవి పూర్తిగా పర్యావరణహితమైనవి కావడంతో భక్తులు గోమయ గణపయ్యను ప్రతిష్టించడానికి ఇష్టపడుతున్నారన్నారు.కోవిడ్ ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో గత ఏడాది గోమయ గణేష్ విగ్రహాలను పంపిణీ చేయలేదని, బంకమట్టి తో తయారు చేసి మాత్రమే అందించామని ఈ ఏడాది మంచిర్యాల నియోజకవర్గంలో బంక మట్టి గోమయ వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు మదుపు రామ్ ప్రకాష్ తెలిపారు.

## జానకిపురం ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన జిల్లా పరిషత్ చైర్మన్



బోనకల్లు సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి: బోనకల్ మండలం జానకిపురం ప్రభుత్వ పాఠశాలను ఈరోజు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పరిశీలించడం జరిగింది. ముందుగాపాఠశాలలోనీ క్లాసు రూములను పరిసర ప్రాంతాలను వంటశాలను ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించినారు.అనంతరం జెడ్పీ చైర్మన్ కమల్ రాజు మాట్లాడుతూ విద్యార్థులను కరోనా నిబంధనలు పాటిస్తూ ఎటువంటి భయాందోళనకు గురి కాకుండా చదువుకోవాలనే, ఇంకా పాఠశాలకు రాని వారు ఎవరైనా ఉంటే ఉపాధ్యాయులను వారితో మాట్లాడి పాఠశాలకు వచ్చే విధంగా విద్యార్థులకు తెలియ చేయాలని అన్నారు.అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పిల్లలకు కావాల్సిన సదుపాయాలు అన్నీ ఉన్నాయో లేవో అడిగి తెలుసుకున్నారు. థర్మామీటర్ శానిటైజర్ మాస్కులు అందుబాటులో ఉంచుకుని పిల్లలకుఆరోగ్య భద్రత విషయంలోఅనగా జ్వరం లాంటి ఎటువంటి ఇబ్బంది వచ్చినా వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తెలియజేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అనంతరం మధ్యాహ్న భోజన తయారీ చేసే వారి వద్దకు వెళ్లి భోజనం తయారు చేసేటప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకొని విద్యార్థులకు భోజనం తయారు చేయాలని, పరిశుభ్రతను పాటించాలని వారికి తెలియజేశారు.అనంతరం ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి విద్యార్థులను స్కూల్ కు వచ్చే విధంగా గ్రామంలోకి వెళ్లి మోటివేషన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసిబానోత్ కొండ, గ్రామ సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు,వివిధ హోదాల్లో ఉన్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కే జి బి వి గురుకుల పాఠశాల సిబ్బందికి వెంటనే పీఆర్సీని అమలు చేయాలి: టీఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల కమిటీ



ఎర్రుపాలెం సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన లంచ్ అవర్ డెమో స్ట్రేషన్ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండలం కేజీబీవీలో కేజీబీవీ సిబ్బందికి వెంటనే పీఆర్సీ అమలు చేయాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ అధ్యక్షులు నాగరాజు గారు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండలం టీఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు మాట్లాడుతూ కేజీబీవీ గురుకుల పాఠశాల సిబ్బంది కి ప్రభుత్వం ప్రకటించిన పిఆర్సి ఇంతవరకూ అమలుకు నోచుకోలేదని వెంటనే వీరికి పిఆర్సిప్రకటించి టైం స్కేల్ ఇవ్వాలని కోరారు గతంలో పోరాటాల ఫలితంగా మరియు ఎమ్మెల్సీ నర్సారెడ్డి ప్రాతినిధ్యంతో సీయల్స్ పెంపుదల సమ్మర్ వేతనం మెటర్నటీ లీవ్ తదితర సమస్యలు టీఎస్ యుటిఎఫ్ పోరాట ఫలితంగా వచ్చినవని వారు తెలియజేశారు అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ కేజీబీవీ లో ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే నింపాలని డిమాండ్ చేశారు అలాగే కే జి బి సిబ్బంది కృష్ణవేణి విజయలక్ష్మి మాట్లాడుతూ మా సమస్యల పట్ల యూట్యాబ్ అండదండలుగా ఉందని యూట్యాబ్ ట్రిపుల్ లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో సరితా గారు లిడియా జయంతి లక్ష్మి సులోచన నాగమణి జ్యోతి స్వరూప కోటేశ్వరమ్మ కుమారి ఇ తదితరులు పాల్గొన్నారు

## పండుగ సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలి

సంగారెడ్డి సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి: పండుగ అనేది సంతోష



కరమైన వాతావరణంలో జరుపుకునే విధంగా ఉండాలన్నారు. అలా కాకుండా పండుగ పేరుతో చందాలకు ఎగబడుతున్నారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఉన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా చందాలకొరకు రోడ్డుకు అడ్డంగా రాల్లు కట్టెలను పెట్టి వచ్చే పోయే ప్రయాణికులను చందాలు చెల్లించాలని కొందరు ఇబ్బంది పెడుతున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



ఎర్రుపాలెం సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల నందు(బిసి కాలనీ) పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంగా గురునాథరెడ్డి ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పెన్సిల్లు, స్కేల్ లు, 104 విద్యార్థులకు 14 వేల విలువచేసే వాటిని, ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పిటిసి శీలం కవిత, సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, ఎం ఈ వో వై ప్రభాకర్ చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి, మరియు పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు జంగా గురునాథ రెడ్డి కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మహిళా మండలి అధ్యక్షురాలు ఉమామహేశ్వరి, హై కేర్ హాస్పిటల్స్ సర్జన్ మురళీ కృష్ణ రెడ్డి, ప్రవీణ్, పాఠశాల చైర్మన్ వేమిరెడ్డి పాపిరెడ్డి ఉపాధ్యాయులు గోలి చిన్నప్ప, సుకన్య పాల్గొన్నారు.

## గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి



మధిర సెప్టెంబరు 08, ప్రజాపాలన ప్రతినిధి: గణేష్ మంటపాల నిర్వహణ కమిటీదారులు తప్పనిసరిగా పోలీసు శాఖ నుండి అనుమతి తీసుకోవాలని మధిర సీఐ మురళి తెలిపారు. బుధవారం స్థానిక రిక్రియేషన్ క్లబ్ కల్యాణ మండపంలో గణేష్ ఉత్సవ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా గణేష్ మండపాల ఏర్పాటుకు, విగ్రహాల ఏర్పాటుకు ఉత్సవ కమిటీలు మంటపాల అనుమతి కోసం అన్ని వివరాలతో పోలీసు వెబ్ సైట్ నందు ఆన్లైన్ ద్వారా దరకాస్తూ చేసుకోవాలన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను తాను పరిశీలించి అనుమతి నిమిత్తం వైరా ఏసీపీ వద్దకు పంపడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏసీపీ పరిశీలన అనంతరం అనుమతి ఇవ్వటం జరుగుతుందని ఆయన అన్నారు. సక్రమంగా లేని దరఖాస్తులను తిరస్కరించబడతాయని ఆయన తెలిపారు. గణేష్ మంటపాల నిర్వహణ కమిటీదారులు విదిగా మంటపాల్లో విగ్రహం దగ్గర విగ్రహ నిమజ్జనం అయ్యేంతవరకు అనుమతి పత్రాన్ని అతికించాలని ఆయన సూచించారు. గణేష్ మంటపాల నిర్వహణ కమిటీదారులు ఆన్లైన్ దరఖాస్తు ఫారంతో పాటు విద్యుత్ శాఖ అనుమతి హౌస్ ఓనర్ లేదా రెసిడెంట్ అసోసియేషన్ లేదా మున్సిపాలిటీ నుండి అనుమతి తీసుకొన్న పత్రాన్ని స్పీకర్స్ కోసం ప్రత్యేకంగా అనుమతి పత్రాన్ని కూడా విధిగా జత చేయాలన్నారు. గణేష్ మండపాల వద్ద డిజేకి అనుమతి లేదన్నారు. రహదారులపై విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని ఆయన పేర్కొన్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు భక్తులందరూ సహకరించవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సైదులు ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి పట్టణ ఎస్ఐ సతీష్ కుమార్ కమిషనర్ అంబటి రమాదేవి విద్యుత్ శాఖ ఏఈ శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# మహేష్ మూవీలో 'కేజీఎఫ్' స్టార్




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా ప్రస్తుతం సర్కారు వారి పాట చిత్రం షూటింగ్ జరుగుతోంది. అతి త్వరలోనే ఆ సినిమా ను ముగించేందుకు దర్శకుడు పరశురామ్ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నాడు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఆ సినిమా షూటింగ్ ను ఈనెల చివరి వరకు లేదా వచ్చే నెలకు ముగించేలా ప్లాన్ చేస్తున్నారట. అతి త్వరలోనే తన తదుపరి సినిమాను త్రివిక్రమ్ దర్శకత్వంలో చేసేందుకు గాను మహేష్ బాబు రెడీ అవుతున్నాడు అనే వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం సినిమా కు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ లో దర్శకుడు త్రివిక్రమ్ బిజీగా ఉన్నాడని సమాచారం అందుతోంది. ప్రస్తుతానికి సినిమా షూటింగ్ ను అక్టోబర్ లో మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి అంటూ వార్తలు వస్తున్నాయి. కాని కరోనా పరిస్థితులు ఎటు నుండి ఎటు వైపుకు మరల్చేను అనేది తెలియడం లేదు. షూటింగ్ ఎప్పుడు ప్రారంభం అయినా సినిమా మాత్రం రచ్చ రచ్చ ఉంటుంది అనే నమ్మకంతో మహేష్ బాబు అభిమానులు ధీమాగా ఉన్నారు. ఇక మహేష్ బాబుకు జోడీగా ఈ సినిమాలో నటించబోతున్నది ఎవరు అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో సినిమాలో కీలక పాత్రలో నటించేది ఎవరు కూడా చర్చ జరుగుతోంది. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా కోసం దర్శకుడు త్రివిక్రమ్ బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ను కీలక పాత్రకు గాను ఎంపిక చేశారు అనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే సౌత్ లో కేజీఎఫ్ 2 లో నటించిన సంజయ్ దత్ ఈసారి అంతకు మించి అన్నట్లుగా సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలో నటించేందుకు గాను గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. బాలకృష్ణ అఖండ సినిమాలోనే సంజయ్ దత్ ను నటింపజేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి అనేది వార్తలు వచ్చాయి. కాని ఆ సమయంలో సంజయ్ దత్ అనారోగ్య పరిస్థితుల కారణంగా ఆయన సినిమాను చేయలేక పోయాడు. కేజీఎఫ్ 2 తర్వాత సంజయ్ దత్ తెలుగు మరియు ఇతర సౌత్ భాషల సినిమాల్లో వరుసగా నటించడం ఖాయం అనుకుంటూ ఉన్నారు. ఈ సమయంలోనే సంజయ్ దత్ కు మహేష్ బాబు ఫిల్మ్ మేకర్స్ నుండి పిలుపు వచ్చిందని సమాచారం అందుతోంది. త్రివిక్రమ్ చెప్పిన కథ నచ్చడం తో పాటు పవర్ ఫుల్ పొలిటికల్ పర్సన్ పాత్ర అవ్వడం వల్ల సంజయ్ దత్ ఓకే చెప్పాడు అనేది సమాచారం. మొత్తానికి ఈ సినిమాకు సంబంధించిన వార్త ఒకొక్కటి సినిమాపై అంచనాలు ఆకాశమే హద్దు అన్నట్లుగా పెంచేస్తూనే ఉంది. తాజాగా మరోసారి ఈ సినిమాలో సంజయ్ దత్ ఉండబోతున్నాడు అనే వార్త అంచనాలు పెంచేస్తుంది. అతడే పార్థ అనే టైటిల్ తో ఈ సినిమాను రూపొందించే అవకాశాలు ఉన్నాయి. మహేష్ బాబు త్రివిక్రమ్ ల కాంబోలో చాలా కాలం తర్వాత రాబోతున్న సినిమా అవ్వడం వల్ల అంచనాలు భారీగా ఉన్నాయి. వచ్చే ఏడాది సమ్మర్ లో విడుదల చేసేలా త్రివిక్రమ్ ప్లాన్ చేస్తున్నాడు.

## "సర్కారు వారి పాట"లో ఈ పార్ట్ ఎక్కువలానే ఉంది!




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా కీర్తీ సురేష్ హీరోయిన్ గా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం "సర్కారు వారి పాట". దర్శకుడు పరశురామ్ పెట్ల తెరకెక్కిస్తున్న ఈ స్టైలిష్ అండ్ మాస్ ఎంటర్టైనర్ చిత్రం ఇప్పుడు శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే మరియు ఇది వరకే మొన్న గోవాలో ఓ అదిరే యాక్షన్ సీక్వెన్స్ ని కంప్లీట్ చేసిన మహేష్ ఇప్పుడు స్టార్ట్ చేసిన కొత్త షెడ్యూల్ ని కూడా మరో అదిరే యాక్షన్ బ్లాక్ తోనే స్టార్ట్ చేసినట్టు తెలుస్తుంది. మరి గత షెడ్యూల్స్ లో కూడా యాక్షన్ బ్లాక్ లే ఎక్కువ ఉన్నాయి. దీనిని బట్టి సర్కారు వారి పాట లో యాక్షన్ సీక్వెన్స్ ల ఫీస్ట్ కాస్త ఎక్కువే ఉండేలా ఉందని చెప్పాలి. మరి ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా ఈ ఫస్ట్ సింగిల్ కూడా త్వరలోనే రానుంది అని టాక్ ఉంది.. ఇక అలాగే ఈ చిత్రానికి మైత్రి మూవీ మేకర్స్ మరియు 14 రీల్ ఎంటర్టైన్మెంట్స్ వారు సంయుక్తంగా నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

# షారూక్ ని సౌత్ కి కనెక్ట్ చేస్తున్న అట్లీ.. దళపతి భళ్లా సాయం!



ఇటీవల ట్రెండ్ మారింది. ఇప్పుడంతా పాన్ ఇండియాదే హవా. సౌత్ సినిమాలన్నీ ఉత్తరాది మార్కెట్ ని కొల్లగొడుతుంటే ఈ రేస్ లో బాలీవుడ్ వెనకబడిందనే చెప్పాలి. అందుకే ఇటీవల గేమ్ ఛేంజ్ చేసేందుకు హిందీ తారలు కూడా ప్రయత్నాలు ప్రారంభించారు. ఉత్తరాది న భారీ రిలీజ్ లతో పాటు ఇటు సౌత్ లోనూ పెద్ద ఎత్తున తమ సినిమాలు రిలీజవ్వాలంటే ఇరుగు పొరుగు స్టార్లను కూడా కలుపుకుని వెళ్లాలని నిర్ణయించుకుంటున్నారు. ఈ నిర్ణయానికి కింగ్ ఖాన్ షారూక్ కూడా అతీతుడు కాడు. తన ఫ్రెండు సల్మాన్ ఖాన్ ఏకంగా సౌత్ లోనే అడుగుపెట్టేస్తున్నాడు. చిరంజీవి గాడ్ ఫాదర్ లో నటిస్తున్నాడు. ఇంతలోనే షారూక్ కూడా దక్షిణాది మార్కెట్లో వెలగాలని కలలుగంటున్నాడు. తన ఫేట్ మారాలంటే సౌత్ ని కొల్లగొట్టాలన్నదే ఇప్పుడు అతడి ధ్యేయం. దర్శకుడు అట్లీ కుమార్ షారూఖ్ ని డైరెక్ట్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే సినిమాని ప్రారంభించారు. పాన్ ఇండియా అప్పీల్ తో భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాలో బాలీవుడ్ బాద్ షా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ఆసక్తికరంగా సౌత్ సినిమాకి చెందిన ఇద్దరు తారలు ఈ సినిమాలో భాగం అవుతారనే ప్రచారం జరుగుతోంది. భళ్లాలుడు రానా దగ్గుబాటి .. దళపతి విజయ్ ఈ సినిమాలో భాగం కానున్నారని ముంబై మీడియా కోడై కూస్తోంది. ఈ సినిమాలో రానా కీలక పాత్ర పోషిస్తుండగా.. విజయ్ పాత్ర ప్రత్యేక పాత్రలో మెరుస్తారట. అట్లీ బ్యాక్ టు బ్యాక్ విజయ్ కి మూడు బ్లాక్ బస్టర్లు ఇచ్చాడు. అందువల్ల విజయ్ కాదనడు. అలాగే రానాతోనూ అతడికి సత్సంబంధాలున్నాయి. ఇంకా టైటిల్ నిర్ణయించని ఈ చిత్రంలో షారూఖ్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గా క్రిమినల్ గా డ్యూయల్ పాత్రల్లో కనిపించనున్నారు. రానా దగ్గుబాటి విలన్ సహచర బృందంలో ఓ కీలక వ్యక్తిగా నటిస్తున్నట్లు సమాచారం. ఇది నయనతారకు హిందీ డెబ్యూ మూవీ. షారూక్ సరసన నయనతార కథానాయికగా నటిస్తోంది. ప్రియమణి- యోగి బాబు - సాన్యా మల్హోత్రా ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాత్కాలికంగా జవాన్ అని పేరు ప్రచారంలో ఉంది. షూటింగ్ ప్రస్తుతం పూణేలో జరుగుతోంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెలువడనున్నాయి.

పఠాన్ సక్సెస్ చాలా కీలకం!


గత కొన్నేళ్లుగా వరుస పరాజయాలు కింగ్ ఖాన్ ని ఉక్కిరిబిక్కిరి చేశాయి. ఈ పరాజయాలు అతడి ఉనికినే ప్రశ్నించాయి. ఆయన ఎంత బాద్ షా అయినా వరుస ఫ్లాపులు మార్కెట్ వర్గాల్లో కల్లోలానికి కారణమయ్యాయి. అందుకే ఖాన్ ఆచితూచి అడుగులేస్తున్నారు. ఏళ్ల తరబడి గ్యాప్ తీసుకుని దర్శకుల ఎంపికను కూడా మార్చారు.

పఠాన్ చిత్రం నాలుగేళ్ల గ్యాప్ తో ప్రారంభించారు. ఈ చిత్రానికి సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. యష్ రాజ్ క్యాంప్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రంలో జాన్ అబ్రహం విలన్ పాత్రను పోషిస్తుండడం ఆసక్తిని కలిగిస్తోంది. ఇటీవల భారీ యాక్షన్ సన్నివేశాల్ని తెరకెక్కించారు. ఈ చిత్రంలో దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తోంది. అటుపై అట్లీతో సినిమాని ప్రారంభించారు.

హిరాణీతోనూ భారీ ప్లానింగ్..!

బాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ రాజ్ కుమార్ హిరాణీ తో షారూక్ భారీ ప్రయోగానికి సన్నాహకాల్లో ఉన్నారు. ఈ కాంబినేషన్ గురించి చాలా కాలంగా మీడియాలో కథనాలు వస్తున్నాయి. ప్రస్తుతం స్క్రిప్టింగ్ జరుగుతోంది. హిరాణీ అతని రచనా భాగస్వామి కనికా ధిల్లాన్ ఇటీవల స్క్రిప్ట్ ను పూర్తి చేసారు. ఇంతకుముందు హిరాణీ షారూఖ్ కి మరో కథను వివరించారు. కానీ దానిలో రెండవ భాగం ఆశించినంత బాగా లేనందున మేకర్స్ కొత్త కథపై పనిచేశారు. కొత్త స్క్రిప్ట్ షారూక్ కి నచ్చింది. త్వరలోనే కాస్టింగ్ ప్రక్రియను కూడా ప్రారంభించనున్నారని తెలిసింది. హిరాణీ ఆస్థాన ఏజెంట్ ముఖేష్ ఛబ్రా క్యాస్టింగ్ పనులను చూస్తున్నారు. ఈ చిత్రంలో తాప్సీ పన్నూ కథానాయికగా నటించేందుకు ఆస్కారం ఉందని తెలిసింది. ఈ సినిమా కథాంశం ఆసక్తికరం. వలసదారుల నేపథ్యంలో సాగే సామాజిక డ్రామా ఇది. ఈ చిత్రం చాలా భాగం కెనడాలో తెరకెక్కనుంది. పేరులేని ఈ ప్రాజెక్ట్ షూటింగ్ 2022 లో ప్రారంభమవుతుంది.

# పవన్ అదనంగా మరో పది కోట్లు తీసుకుంటున్నాడా..?



టాలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరైన పవన్ కళ్యాణ్.. 'అజ్ఞాతవాసి' తర్వాత సినిమాల నుంచి కాస్త గ్యాప్ తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే 'వకీల్ సాబ్' సినిమాతో సాలిడ్ రీఎంట్రీ ఇచ్చిన బాక్సాఫీస్ కు తన స్టామినా ఏంటో మరోసారి గుర్తు చేశాడు. కరోనా పాండమిక్ సమయంలో విడుదల అవడం వల్ల కలెక్షన్స్ కాస్త తగ్గినప్పటికీ.. ఈ సినిమా మేకర్స్ కి ప్రాఫిటబుల్ ప్రాజెక్ట్ గా నిలిచింది. పవన్ కళ్యాణ్ ఈ సినిమా కోసం రూ. 50 కోట్లు రెమ్యూనరేషన్ గా తీసుకున్నాడని టాక్ ఉంది. 'వకీల్ సాబ్' తో కంబ్యాక్ ఇచ్చిన పవన్ కళ్యాణ్.. వస్తూనే మరో ఐదు చిత్రాలను లైన్ లో పెట్టారు. కెరీర్ లో ఎప్పుడూ లేని విధంగా ఒక ప్రాజెక్ట్ సెట్స్ మీద ఉండగానే మరో సినిమా షూటింగ్ ప్రారంభించి.. ఒకేసారి రెండు సినిమాలకు సంబంధించిన చిత్రీకరణలో పాల్గొంటూ వస్తున్నారు. ప్రస్తుతం 'భీమ్లా నాయక్' షూటింగ్ పూర్తి చేసే పనిలో ఉన్నాడు. వచ్చే నెలలో క్రిష్ దర్శకత్వంలో తెరకెక్కే 'హరి హర వీరమల్లు' చిత్రీకరణను తిరిగి ప్రారంభిస్తారు. ఈ క్రమంలో హరీష్ శంకర్ సినిమాని సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నట్లు మేకర్స్ ఇటీవల ప్రకటించారు. 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత పవన్ కళ్యాణ్ - డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబోలో రాబోతున్న %ూూఖ%28 పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని - వై.రవి శంకర్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. అయితే ఈ సినిమా కోసం పవన్ తన పారితోషికాన్ని పెంచేసాడని టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం తీసుకుంటున్న రెమ్యూనరేషన్ కు అదనంగా మరో రూ.10 కోట్లు కలిపి మొత్తంగా రూ. 60 కోట్లు తీసుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది. టాలీవుడ్ లో ప్రస్తుతం క్రేజీ ప్రాజెక్ట్స్ ని హ్యాండిల్ చేస్తున్న మైత్రీ టీమ్.. పవన్ కళ్యాణ్ అడిగినంత ఇవ్వడానికి రెడీ అయ్యారట. ఈ నేపథ్యంలో పవన్ పిఎస్పికె 28 కోసం బల్క్ డేట్లను కేటాయిస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ చేసిన హరీష్ శంకర్.. పవన్ కోసం ఎదురు చూస్తున్నాడు. ఇకపోతే ఈ చిత్రంలో పూజా హెగ్డే ని హీరోయిన్ గా తీసుకున్నట్లు టాక్. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. అయానంక బోస్ సినిమాటోగ్రఫీ అందిస్తారు. ఆనంద్ సాయి ఆర్ట్ డైరెక్టర్ గా.. చోటా కె ప్రసాద్ ఎడిటర్ గా వర్క్ చేయనున్నారు.

# సహజ నటి ఇంట్లో విలన్ పుట్టాడు!

సహజ నటి జయసుధ నటవారసుడు.. పెద్దకుమారుడు శ్రేయాన్ష్ ఆరేళ్ల క్రితం బస్తీ అనే సినిమాతో టాలీవుడ్ లో హీరోగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితాన్నివ్వలేదు. ఆ తర్వాత శ్రేయాన్ష్ కనిపించలేదు. తొలి ఫెయిల్యూర్ తర్వాత శ్రేయాన్ష్ పరిశ్రమకు దూరం అయ్యాడు. దీంతో అతను సినిమాలపై అంత ఎఫేర్ట్ కూడా పెట్టినట్లు ఎక్కడా కనిపించలేదు. హీరోగా రాణించడం కష్టమని తప్పుకున్నాడా? లేక సినిమాలంటే ఆసక్తి లేక ఎగ్జిట్ అయ్యాడా? అన్నది పక్కనబెడితే.. అటుపై తల్లిదండ్రుల వ్యాపారల్లో బిజీ అయినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా జయసుధ చిన్న కుమారుడు నిహార్ కపూర్ కూడా టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చాడు. గ్యాంగ్ స్టర్ గంగరాజు చిత్రంతో అతడు విలన్ గా ఎంట్రీ ఇస్తున్నాడు. మరి అన్నయ్య అనుభవంతో ఇలా చేస్తున్నాడా? లేక పెద్దల సలహాలతో ముందుకు సాగుతున్నాడా? అన్నది తెలియదు గానీ నిహార్ మాత్రం అన్నయ్యకు పూర్తి కాంట్రాస్ట్ గా ప్రతి నాయకుడిగా ఎంట్రీ ఇచ్చాడు. మెడలో సాలువా ధరించి.. చేతిలో కత్తి పట్టుకుని రౌద్రంతో కూడిన నిహార్ లుక్ ని రిలీజ్ చేసారు. లక్ష చదలవాడ.. వేదిక దత్ హీరో..హీరోయిన్లుగా గ్యాంగ్ స్టర్ గంగరాజు తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి ఈషాన్ సూర్య దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులోనే నిహార్ కపర్ విలన్ గా నటిస్తున్నాడు. నేడు నిహార్ పుట్టిన రోజు సందర్భంగా తన పాత్రకు సంబంధించిన లుక్ ని రిలీజ్ చేసారు. నిహార్ మంచి హైట్.. వెయిట్ తో భీకరంగా ఉన్నాడు. విలన్ పాత్రలకు పక్కాగా సరితూగుతాడని ఫీడ్ బ్యాక్ వస్తోంది. నిహార్ ని విలన్ గానే ఎంట్రీ ఇస్తే బాగుంటుందని గతంలోనూ వార్తలొచ్చాయి. వాటన్నింటిని బేరీజు వేసుకుని నిహార్ విలన్ గానే లాంచ్ అవుతున్నాడు. మరి టాలీవుడ్ లో విలన్ గా ఎంత వరకూ రాణిస్తాడో చూడాలి. టాలీవుడ్ లో విలన్ పాత్రలకు మంచి డిమాండ్ ఉంది. ఇక్కడ సరైన లోకల్ విలన్లు లేకపోడంతో బాలీవుడ్ నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నిహార్ విలన్ గా సక్సెస్ అయితే గనుక మంచి భవిష్యత్ ఉంటుందనడంలో సందేహమేం లేదు. జయసుధకు మెగా కాంపౌండ్ మంచు కాంపౌండ్ సహా అక్కినేని కాంపౌండ్ నందమూరి కాంపౌండ్ తోనూ గొప్ప సత్సంబంధాలున్నాయి. నిహార్ కి అది కలిసొస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. నీహార్ మరో సోనూసూద్ లా ఎదగాలని ఆకాంక్షిద్దాం.

జయసుధ ప్రస్థానం ఇదీ..


సహజనటి జయసుధ తెలుగు-తమిళం- హిందీ-మలయాళ పరిశ్రమలకు సుపరిచితం. టాలీవుడ్ లో అగ్ర కథానాయికగా దశాబ్దాల పాటు కొనసాగిన జయసుధ(60) అ ట ు ె ్వ రాజకీయాల్లోనూ రాణించారు. హిందీ నటుడు జితేంద్ర కజిన్ నితిన్ కపూర్ ని 1985లో ె ం ం డ లో వి వా ా హ ం ఆడిన సంగతి




తెలిసిందే. ఈ జంటకు ఇద్దరు సంతానం. పెద్ద కుమారుడు నిహార్ బిజినెస్ మేన్. రెండో వాడు శ్రేయాన్ కపూర్ హీరో అయ్యారు. శ్రేయాన్ జాతీయ స్థాయి క్రీడల్లో షూటర్ గానూ రాణించారు. 020లో పెద్ద కొడుకు నిహార్ కపూర్ పెళ్లితో సెటిలయ్యాడు. దిల్లీకి చెందిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అమృత్ కౌర్ ని అతడు వివాహమాడారు. భర్త నితిన్ కపూర్ మరణానంతరం జయసుధ పూర్తిగా సామాజిక కార్యక్రమాలతో పాటు ప్రజా సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం రాజకీయంగా తనకు ప్లస్ అయ్యింది. కాంగ్రెస్ పార్టీలో సికిందరాబాద్ ఎమ్మెల్యేగా కొనసాగిన జయసుధ కొన్నాళ్ల పాటు రాజకీయాలకు బ్రేక్ ఇచ్చి సామాజిక కార్యక్రమాలకే అంకితమయ్యారు. ఇటీవలే పార్టీ మారిన సంగతి తెలిసిందే. గత జనరల్ ఎలక్షన్స్ కి ముందు వైయస్సార్ సీపీ పార్టీ ఏపీ వింగ్ లో చేరారు. మహిళా నాయకురాలిగా ఎంతో పరిణతితో సేవలందించారు. పరిశ్రమలో టీఎస్సార్- చిరంజీవి- మోహన్ బాబు- బాలకృష్ణ ఇలా ఎందరో స్నేహితులు ఉన్నారు. సౌత్ - నార్త్ నుంచి సినీరాజకీయ వర్గాల్లో స్నేహితులు ఉన్నారు.

జయసుధ నటన నుంచి తప్పుకున్నారా?

తనదైన నటప్రతిభతో దశాబ్దాల పాటు ఏలిన సహజనటి జయసుధ ఇటీవల ఎందుకనో స్థబ్దుగా ఉన్నారు. ఎయిటీస్ స్టార్ల పార్టీలో తప్ప పెద్దగా యాక్టివ్ గా కనిపించడం లేదు. అయితే నటన నుంచి విరమించారా? అంటే.. అలాంటిదేమీ లేదు. జీ 5 తమిళ వెబ్ సిరీస్ కరోలిన్ కామాక్షితో సీనియర్ నటి మీనా తన డిజిటల్ అరంగేట్రం చేసారు. వేరొక వెబ్ సిరీస్ లో మీనాతో పాటు జయసుధ నటించనున్నారని ప్రచారమైంది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989